విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

గురువారం 10 ఏప్రిల్ 2025 8 పేజీలు

రైతాంగ సమస్యల పరిష్కారానికి

ఐక్యపోరాటాలే మార్గం

రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కేవీవీ ప్రసాద్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రైతాంగ సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కేవీవీ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ, ఏపీ రైతు సంఘం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ నాగార్జున సాగర్ కాలువకు రూ. 5వేల కోట్ల నిధులు కేటాయించి ఆధునీకరించాలని కోరారు. వ్యవసాయానికి సాగునీటిని కల్పించడంలో పాలకులు తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నాయని ఆరోపించారు. మిర్చిని క్వింటా రూ. 20వేలకు తగ్గకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. వ్యవసాయ పథకాలకు 90 శాతం సబ్సిడీ ఇచ్చి రైతులను మిగతా 2 లో ...

గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు

'చంద్ర రాజేశ్వరరావు'

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉత్తమ కమ్యూనిస్టు, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి, నిజాం పాలనకు వ్యతిరేకంగా రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు సీపీఐ పూర్వ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ కొనియాడారు. అమరజీవి మిగతా 2 లో ...

ప్రమాదంలోకి ప్రజాస్వామ్యం

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-తిరువూరు: దేశ ప్రజాస్వామ్యక వ్యవస్థ పెను ప్రమాదంలోకి వెళ్తుంది. లౌకికవాద పరిరక్షణ కొరకు ప్రజలందరూ ముందుకు రావాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు, వక్ఫ్‌బోర్డ్ ఆస్తుల చట్ట సవరణ వ్యతిరేకిస్తూ, మైనార్టీలపై దాడులను ఖండిస్తూ, తిరువూరు పాత బస్టాండ్ సెంటర్ ఎస్‌డి మార్ట్ ఆవరణలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే నాగుల్ మీరా అధ్యక్షతన బుధవారం సాయంత్రం బహిరంగ సభకు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ సేవ్ ది ఇండియా సేవ్ ది కాన్స్టిట్యూషన్, రాజ్యాంగం విలువలు పడిపోతున్న ఈ రోజున గత పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోదీ చార్సోబర్ పార్లమెంట్లో స్థానాలు కావాలని గత ఎన్నికల్లో ప్రజలు 400 సీట్లు ఇస్తే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చే అవకాశం ఉంది కాబట్టి మిగతా 2 లో ...

జిల్లా సమగ్రాభివృద్ధిలో

ఉద్యోగుల పాత్ర కీలకం

సమన్వయంతో అభివృద్ధికి కృషి చేద్దాం : కలెక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లా సమగ్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ఉద్యోగులు, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేసి ప్రభుత్వ లక్ష్యాలు నేరవేర్చాడంలో భాగస్వాములమవుదామని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మిగతా 2 లో ...

లక్ష్మీ నరసింహాస్వామి పార్కును ప్రారంభిం చిన మంత్రి లోకేష్

వివరాలు 8 లో ...

గ్యాస్ ధర పెంపుపై సీపీ ఆందోళన

వివరాలు 8 లో ...

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి : కలెక్టర్

వివరాలు 5 లో ...

కేంద్రం పథకాల అమలుకు కృషి చేయాలి

20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పురోగతిపై కలెక్టర్ బాలాజీ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఉపాధిహామీ పథకం ప్రస్తుత అమలు తీరు, మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, జిల్లాలోని ప్రతి గృహానికి సురక్షిత తాగునీరు కుళాయి ఇచ్చే సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జల్ జీవన్ మిషన్ అమలు తీరు, 2019-24 మధ్య జిల్లాలో స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం 2015-16 లో అమృత్ పథకం కింద ఇచ్చిన నిధులు వినియోగం, అమృత్ 2.0 లక్ష్యాలు, గ్రామీణ సడక్ యోజన, లాక్ పతి దీదీ, గరీబ్ కళ్యాణ్, అన్న యోజన, పిఎం సూర్యఘర్, కుసుమ్, పీఎం ఆవాస యోజన, టిడ్కో గృహాలు, పీఎం విశ్వకర్మ యోజన, పీఎం సమ్మాన్ నిధి వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు బందరు పోర్టు నిర్మాణం పురోగతి, పోర్ట్ ఆధారిత ప్రాజెక్టుల అవసరంపై సమీక్ష జరిగింది. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చైర్మన్ లంకా దినకర్, జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ తో కలిసి బుధవారం జిల్లాలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు, పురోగతి, మౌలిక సదుపాయాలకు సంబందించిన అంశాలపై సంబందిత శాఖల అధికారులతో సమీక్షించారు. మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మట్టా ప్రసాద్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. అనంతరం ఆయన జడ్పీ సమావేశ మందిరంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ సంకల్పం వికసిత్ భారత్ 2047, మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

రైతాంగ సమస్యల పరిష్కారానికి ఐక్యపోరాటాలే మార్గం

ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. రైతుల సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని కోరారు. నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు కూడా బోర్డు పరిధిలో చేర్చి గిట్టుబాటు ధరలు కల్పించాలని, ప్రస్తుతం రైతాంగం వద్ద ఉన్న బర్లీ పొగాకును ప్రభుత్వ సంస్థల ద్వారా గత ఏడాది ధరకు తగ్గకుండా కొనుగోలు చేయించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ ప్రధానంగా భూసంస్కరణలు జరగాలని, రైతాంగానికి కనీస మద్దతు ధరలు దక్కాలని చెప్పిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ నాగార్జున సాగర్ కాల్వలైన మేజర్లను పొడిగించి నాదెండ్ల, యడ్లపాడు, చిలకలూరిపేట, బల్లికురవ, యద్దనపూడి, పర్చూరు, పెదనందిపాడు మండల్లోని గ్రామాల్లో ప్రజానీకానికి తాగునీరు, సాగునీరు అందించవచ్చన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు కనీసం 200 రోజులు పనిదినాలు కల్పించి, వారికి రూ. 600 వేతనంగా ఇవ్వాలని కోరారు. సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రవహించే కుప్పగంజి, నక్కవాగు, ఓగేరు వాగులలో జంగిల్ క్లీనింగ్ చేయించి ఆధునీకరించాలని, కరకట్టలు నిర్మించాలని డిమాండ్ చేశారు. యడ్లపాడు మండలంలోని వంకాయలపాడు కాలువద్వారా వంకాయలపాడు, యడ్లపాడు గ్రామాల పరిధిలోని కాలువ నీటి ద్వారా గతంలో వరిపంట సాగు జరిగిందని, 1975 నుంచి కాల్వల దిగువ భూములకు సాగునీరు అందటం లేదన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుబాని మాట్లాడుతూ చిలకలూరిపేట-తుర్లపాడు మధ్యలో కుప్పగంజి వాగుపై ఉన్న లోలెవల్ బ్రిడ్జి స్థానంలో హైలెవల్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు పేరు బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో ఉన్న ఎత్తి పోతల పథకాలకు నిధులు కేటాయించి, పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, ఏపీ మహిళా సమఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, వీసీకే పార్టీ నాయకులు వంజా ముత్తయ్య, నాయకులు కందిమళ్ల వెంకటేశ్వర్లు,నాగేశ్వరావు,మల్లికార్జున్, సృజన్ , కొండల్ రావు, తుబాటి సుభాని తదితరులు పాల్గొన్నారు.

గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు 'చంద్ర రాజేశ్వరరావు'

చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో నగర కార్యవర్గ సభ్యులు మంగా శ్రీనివాసరావు అధ్యక్షతన గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు సీపీఐ ప్రధాన కార్యదర్శిగా 28 సంవత్సరాల పాటు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ఉత్తమ కమ్యూనిస్టుగా సేవలందించారన్నారు. చంద్ర రాజేశ్వరరావు అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడుగా కూడా పనిచేసే రైతుల తరఫున ఎన్నో పోరాటాలు చేశారని గుర్తుచేశారు. 1974లో సోవియట్ యూనియన్ సీఆర్‌కు ఆర్డర్ ఆఫ్ లెనిన్ అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రధానం చేసిందని, ఇది ఆయన కమ్యూనిస్టు ఉద్యమ సేవలకు గుర్తింపుగా లభించిందని చెప్పారు. తన జీవితాన్ని పార్టీ శ్రేయస్సు కోసం ధారబోశారని, తన యావత్ 400 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని గుర్తుచేశారు. తాను మరణిస్తే బట్టలు పేదవారికి, పుస్తకాలు పార్టీ గ్రంథాలయాలకు అప్పజెప్పాలని వీలునామాలో పేర్కొన్నారని అన్నారు. చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధనకై ముందుకు సాగుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ అమరజీవి చంద్ర రాజేశ్వరరావు సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు నడిపారన్నారు. నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉద్యమించి భూ పోరాటాల ద్వారా పేద ప్రజలకు ఇంటి స్థలాలు పంచిపెట్టారని చెప్పారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఠా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన ఆంజనేయులు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు జి.సురేష్ బాబు, చల్లా మరియదాసు, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, నగర సమితి సభ్యులు దూపాటి వెంకటరత్నం, ఇరిగినేని వెంకటేశ్వరరావు, బి.తిరుమల, రాగం చంద్రమౌళి, బీవీఆర్, నాయకులు కాయల రామారావు, ఆటో యూనియన్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలోకి ప్రజాస్వామ్యం

అతనికి ఆ సీట్లు రాకుండా ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్, ఆంధ్రప్రదేశ్ జమాతే ఇస్లామి విందు రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అక్బర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్ పిచ్చయ్య, దళిత హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు బుడ్డి.రాయప్ప, సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఎన్టీఆర్ జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి ఎస్ కె సుభాని, అతిథులుగా పాల్గొన్నారు.

భూ పోరాట యోధునికి ఘన నివాళులు

విశాలాంధ్ర-పెడన : భారత కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ పోరాటాల యోధుడు కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని సర్వోదయ చేనేత సొసైటీ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెవివి ప్రసాద్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలు పాటు భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాన్ని నిలబెట్టటమే కాకుండా అనేక ప్రాంతాల్లో భూ పోరాటాలకు నాయకత్వం వహించి పేదలకు భూములు పంపిణీ చేయించడంలో ప్రధానమైనటువంటి పాత్ర పోషించారని అదేవిధంగా మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా, గుండా నిజానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేసి యువకులందర్నీ ఆ వైపున నడిపించినటువంటి మహా నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నార్ల. వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు ఎం. యలమందరరావు, పెడన నియోజకవర్గ కార్యదర్శి పేరిశెట్టి. ఉమాకాంతరావు , ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు కట్టా. హేమ సుందర్ రావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం ఫిలిప్, పెడన పట్టణ కార్యదర్శి తుమ్మా. చినకొండయ్య , గూడూరు మండల కార్యదర్శి యక్కల పితాంబరేశ్వర రావు , బల్ల మల్లికార్జునరావు, పేరి శెట్టి విజయ్ కుమార్, నున్న ఈశ్వరరావు, మేడక. మోక్షానందం, రవీంద్ర సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

జిల్లా సమగ్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

అన్నారు. ఏపిఎన్‌జివో అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ నగర కార్యవర్గ సభ్యులు కలెక్టరేట్‌లో బుధవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా శాఖకు నిర్వహించిన ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు డి.సత్యానారాయణరెడ్డి, సహా అధ్యక్షులు వి.వి.ప్రసాద్, కార్యదర్శి పి.రమేష్‌లకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చాడంలో ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమన్నారు. జిల్లా యంత్రాంగం ఉద్యోగులకు అప్పగించిన లక్ష్యాలను సాధించటంలో మరింత కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంలో ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఉద్యోగులు పారదర్శకమైన సేవలను అందించి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. ఏపిఎన్‌జివో ఎన్‌టిఆర్ జిల్లా నూతన అధ్యక్షులు డి.సత్యనారయణరెడ్డి మాట్లాడుతూ ప్రజా రంజక పాలన అందించడంలో వినూత్నశైలిని అవలంభిస్తూ రాష్ట్రంలోనే ఎన్‌టిఆర్ జిల్లాను మార్గదర్శకంగా నిలిపేందుకు కృషి చేస్తున్న జిల్లా యాంత్రాంగానికి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ప్రజా కలెక్టర్‌గా సామాన్య ప్రజల సమస్యలను ఓర్పుగా విని, స్వయంగా పరిష్కార మార్గాన్ని చూపుతూ కింది స్థాయి అధికారులకు సూచించి పరిష్కరిస్తున్న తీరు ఆయా వర్గాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్న ఉద్యోగులను వెన్ను తట్టి ప్రోత్సహించడం ఉద్యోగులు మరింత ఉత్సహాంగా పనిచేయుటకు దోహదపడుతుందన్నారు. దైనందిక విధులతో పాటు జిల్లా యంత్రాంగం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అంకిత భావంతో సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా కార్యవర్గ సభ్యులు సతీష్‌కుమార్, విశ్వనాథ్, రామకృష్ణ, రమణ, నాగార్జున, నగర కార్యవర్గ సభ్యులు శివలీల, ప్రసాద్, నజీర్ ఉద్దీన్, శ్రీనివాసరావు, కాశీమ్ సాహెబ్, రాంబాబు, విజయశ్రీ, వరప్రసాద్, విద్యాసాగర్, కేశర గణేష్ పాల్గొన్నారు.

కేంద్రం పథకాల అమలుకు కృషి చేయాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు వికసిత్ కృష్ణాజిల్లాతో అది సాధ్యమన్నారు. ప్రభుత్వ పథకాల అమలు రథసారదులుగా వ్యవహరిస్తూ జిల్లా అభివృద్ధికి అదికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అవనిగడ్డలో కార్పొరేషన్ రుణాల పండుగ

విశాలాంధ్ర-అవనిగడ్డ: అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సుదీర్ఘ కాలము తర్వాత పలు కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పలు కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాలుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ యోగితపత్రాలతో నిర్వహించిన మౌకిక పరీక్షలకు హాజరయ్యారు దరఖాస్తుదారులతో పండుగ వాతావరణం వచ్చింది మండలంలోని పలు గ్రామాల చెందిన దరఖాస్తుదారులతో అధికారులతో బ్యాంకు సిబ్బందితో కార్యాలయం ఆవరణ నిండిపోయింది మండలంలో 104 యూనిట్లకు గాను 1040 మంది దరఖాస్తులు చేసుకోగా వీరిలో 576 మంది మౌఖిక పరీక్షలకు హాజరైనట్లు ఎంపీడీవో మర్యాదేవి చెప్పారు అవనిగడ్డలోని ఎస్ బి ఐ, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఎస్ బి ఐ (ఎ డి బి) అధికారులైనా ఎస్ రామకృష్ణారాజు, రవితేజ, వినీల వరుణ్ ,రామయ్యులు దరఖాస్తు దారుల అర్హతపత్రాలను పరిశీలించి మౌఖిక పరీక్షలు నిర్వహించారు.

బంగారం వస్తువులు మాయం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): పాత బంగారం వస్తువులు తెగిపోయిందని కొత్త బంగారం వస్తువులు తయారు చేపించేందుకు వన్ టౌన్ వచ్చిన మహిళ బంగారం వస్తువులు మాయమైయ్యాయి. ఈ ఘటన బుధవారం విజయవాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గన్నవరం కు చెందిన సామ్రాజ్యం తన బంగారు నాను తాడు తెగిపోయిందిన కొత్త వస్తువులు తయారు చేపించేందుకు ఆటోలో విజయవాడ బయలుదేరారు. ఆమె తో పాటు గుర్తుతెలియని ప్రయాణికులు ఉన్నారు. కాళేశ్వరరావు మార్కెట్ శివాలయం వీధిలో బంగారం షాప్ వద్దకు వచ్చే సరికి బ్యాగ్ లో ఉండాల్సిన 3 కాసుల బంగారు తాడు, మరో 3 కాసుల గాజులు, రూ. 50 వేలు నగదు కనిపించలేదు. బాధితురాలు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తప్పించుకుని తిరుగుతున్న నిందితుడు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం) సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక కేసులో ముద్దాయిగా ఉన్న రాజు అనే వ్యక్తి కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తిరుగుతుండటంతో విజయవాడ న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో నిందితుడు నేరస్థుడిగా పరిగణిస్తూ నెల రోజులలోపు కోర్టు లేదా పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. ముద్దాయి ఆచూకీ తెలిసినవారు సూర్యాపేట పోలీస్‌స్టేషన్ 08662573092, 9490617681 నెంబర్లకు తెలియజేయాలని కోరింది.

సప్తగిరి గ్రామీణ బ్యాంక్
కొండపల్లి బ్రాంచి. యన్‌టిఆర్ జిల్లా.

స్వాధీనతా ప్రకటన (for Immovable property)
[Appendix IV under the Act – Rule-8 (1)]

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) రూలు 8 మరియు 9వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణము అనగా **స్వగృహ లోన్ ప్రయారిటీ అకౌంట్ నెం.50015943786, తేది:07-07-2017** ద్వారా ఋణం మొత్తము బకాయి **రూ.1,68,560/- (అక్షరాల ఒకలక్ష అరవైఎనిమిదివేల ఐదువందల అరవై రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి చెల్లించవలసిన వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ **1. శ్రీ చింతల శ్రీను, తండ్రి:** పేరయ్య, 12/205, గీతా మందిర్ సెంటర్, కొండపల్లి-521228 (ఋణగ్రహీత), **2. శ్రీ వేములపల్లి సుధీర్, తండ్రి:** నాగ భూషణం, డి-61, 19-48, బి కాలని, కొండపల్లి-521228 (హామీదారు) వీరిని కోరుతూ **ది:06-12-2024** వ తేదీన డిమాండు నోటీసును జారీచేయడమైనది. ఋణగ్రహీత / తనఖాదారు / హామీదారు **రూ.29,500/-** చెల్లించియున్నారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారు విఫలమైనందున సదరు రూల్ 8 మరియు 9తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ఏప్రిల్ 05, 2025న** స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు / తనఖాదారుకు / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి సప్తగిరి గ్రామీణ బ్యాంక్ యొక్క మొత్తం బకాయి **ది.04-04-2025** నాటికి **రూ.1,44,438/- (అక్షరాల ఒకలక్ష నలభైనాలుగువేల నాలుగువందల ముప్పైఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు **04.04.2025** నుండి చెల్లించవలసిన తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు/తనఖాదారుకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

స్థిరాస్తి వివరము

యన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి గ్రామం, ఆర్‌యస్ నెం.389/1ఎ, (పాత డోర్ నెం.12-102/3, పాత అసెస్‌మెంట్ నెం.7442), కొత్త డోర్ నెం.12-124, కొత్త అసెస్‌మెంట్ నెం.1878 లోని 38 చ॥గ॥లు కలిగిన ఇంటి స్థలము + ఇల్లు నకు హద్దులు: తూర్పు: పంచాయితీరాజ్ రోడ్డు-14.9 అడుగులు, దక్షిణం: మారగాని వెంకట రామారావు మరియు ఇతరుల ఆస్థి-23.0 అడుగులు, పడమర: అత్తూర్ కృష్ణయ్య గారి ఆస్థి-14.9 అడుగులు, ఉత్తరం: చింతల వరదారావు గారు చింతల బాబీకి గిఫ్ట్‌గా ఇచ్చిన ఆస్థి-23.0 అడుగులు..

తనఖాదారు యొక్క పేరు: శ్రీ చింతల శ్రీను.

తేది : 05-04-2025 — అధీకృత అధికారి
ప్రదేశం : కొండపల్లి — సప్తగిరి గ్రామీణ బ్యాంక్

కానిస్టేబుల్ ఆత్మహత్య

విశాలాంధ్ర-గంపలగూడెం: ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి పోలీస్‌స్టేషన్ నందు కానిస్టేబుల్ గా పనిచేస్తున్న చల్లపల్లి. శ్రీనివాసరావు (37), బుధవారం నాడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. సంవత్సర కాలం నుండి సిక్ లీవ్ లో ఉంటూ ఉన్నాడు అంతేకాకుండా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తోటమూలలో తాను అద్దెకు ఉండే ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకున్నాడు . మృతునికి భార్య,ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు స్థానిక ఎస్సై ఎస్ .శ్రీను తెలియజేశారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని సాంఘిక సంక్షేమశాఖ పరిధిలోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ కళాశాలల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విస్సన్నపేట మండలం నరసాపురం లోని గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఎంబిడి.శ్యామల తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 13వ తేదీన ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. ఐదవ తరగతి ప్రవేశ విద్యార్థులకు 13వ తేదీ ఉదయం 10గంటల నుంచి ఇంటర్మీడియట్ ప్రవేశం పొందగోరు విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటల నుంచి ప్రవేశపరీక్ష జరుగుతుందన్నారు.

పోషకాహార విలువలపై సమావేశం

విశాలాంధ్ర-పెదపారుపూడి : పెదపారుపూడి 3వ అంగనవాడి కేంద్రంలో పోషన్ పక్వాడ్ పై గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, వైద్య సిబ్బందితో పోషక విలువలు గురించి తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామస్తులకు ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ జి. అరుణకుమారి బుధవారం తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందించి కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిశ, సీపీ రాజశేఖర్‌బాబు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన డీవీఎంసీ, పౌరహక్కుల రక్షణతో పాటు ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో చట్టం పటిష్ట అమలుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పరిహారం అందించేందుకు, కేసులు సత్వర విచారణలో ఎలాంటి అవరోధాలు లేకుండా చూడాలని, కుల ధృవీకరణ, మెడికల్ సర్టిఫికెట్లు జారీలో జాప్యం లేకుండా చూడాలన్నారు. డివిజన్ స్థాయి విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా జరిగేలా ఆర్డీవోలు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీనివాసశిరోమణి, డీఆర్వో లక్ష్మీనరసింహం, డీసీపీ సరిత, ఆర్డీవోలు చైతన్య, బాలకృష్ణ, మాధురి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ కు విశేష స్పందన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని ఉక్కు కళావేదికలో జగ్గయ్యపేట పట్టణ ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్లు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించి,వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 'ప్రజా దర్బార్'లో వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని మరియు వారి కష్టాలను తొలగించడానికి కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా కొన్ని వార్డులలో, ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న వార్డులలో మౌలిక వసతులు అన్ని సమకూర్చాలని శాంతినగర్ వాసులు కోరియున్నారు. అలానే స్థానిక విలియంపేట, క్రిస్టియన్ పేట సీతారామపురం ప్రజలు మాకు సమయానుకూలంగా మంచినీటి సదుపాయం కల్పించాలని, మధ్యాహ్న సమయంలో మంచినీటి సౌకర్యం ఇస్తున్న కారణంగా పనులకు వెళ్లే వారు ఇబ్బంది పడుతున్నారని, వీలైతే ఉదయాన్నే లేదా సాయంత్రం మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని వారికి తెలిపారు. పట్టణంలో నలుమూలల మౌలిక వసతులు అన్ని సమకూరేలా చర్యలు తీసుకుంటామని, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, ఈరోజు వచ్చిన సమస్యలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రజా దర్బార్ లో మొత్తం 174 అర్జీలు రావడం జరిగిందని అందులో 70 అప్లికేషన్లు రెవెన్యూ విభాగంలో 75 అప్లికేషన్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 10 అప్లికేషన్లు ఎలక్ట్రిసిటీ విభాగంలో మిగతా అప్లికేషన్లు హౌసింగ్ పోలీస్ ఆర్ అండ్ బి ఇరిగేషన్ విభాగములలో ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మొవ్వహైస్కూల్లో అత్యాధునిక వంటశాల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-కూచిపూడి : పామర్రు నియోజకవర్గం లోని మొవ్వ పిఎం శ్రీ శ్రీ మండల కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో 50 లక్షల రూపాయల నిధులతో అత్యధిక వంటశాల నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఆ పాఠశాలపూర్వ విద్యార్థి డాక్టర్ తాతినేని గోపాలరావు, వీణ(హైదరాబాద్) దంపతులు ఆ పాఠశాల విద్యార్థులకు అవసరమైన భోజనశాలను నిర్మించడానికి ముందుకువచ్చి తమ సొంతనిధులు50 లక్షల రూపాయలు కేటాయించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న ఆదాపతులనుపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (పూర్తి అదనపు బాధ్యతలు) సూర్యదేవర శ్రీదేవి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గురిందపల్లిబాబురావు, గ్రామస్తులు మండవ వాసుదేవరావు, తాతినేని శరత్, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు మండవ లక్ష్మి నీలవేణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యా కుటుంబం అభినందించారు.

విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరం

ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్

విశాలాంధ్ర-విజయవాడ: విద్యార్థుల్లో ఉత్తమ సాంకేతికతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడం ముఖ్యమని ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్ అన్నారు.గురునానక్ నగర్‌లోని డాన్‌బాస్కో స్కూల్‌లో రెండురోజులుగా నిర్వహిస్తున్న ఏఐ రాబో డ్రోన్‌ఫెస్ట్ 2025 బుధవారం ఎమ్మెల్యేలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ స్థాయిలో ఇటువంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చూడలేదని విద్యార్థులను తీర్చిదిద్దడంలో డాన్‌బాస్కో స్కూల్ ముందుందని తెలిపారు. అనంతరం డ్రోన్ తయారీ, 3డి ప్రింటింగ్, రోబోటిక్స్, మోడల్స్‌లో ప్రావీణ్యత ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

నిర్ణీత రుసుంతో రెవెన్యూ సేవలు

విశాలాంధ్ర-ఉయ్యూరు : రెవిన్యూ సేవలన్నీ ఇకపై గ్రామ వార్డు సచివాలయం ద్వారా మీ సేవలు ద్వారా నిర్ణీత రుసుం చెల్లించి పొందవచ్చునని ఉయ్యూరు మండల రెవెన్యూ అధికారి హేలా షారోన్ తెలిపారు. అర్జీదారు నిర్ణీత రుసుము చెల్లించి విధిగా రసీదు పొందాలని అంతకుమించి ఎక్కువ సొమ్మును అడిగినట్లయితే ఫిర్యాదు చేయవచ్చని వెంటనే చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు.

పాఠశాల శిక్షణా వేదిక ను బలోపేతం చేయడమే లక్ష్యం

- కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

- కేంద్రీయ విద్యాలయంకు కంప్యూటర్లు అందచేత

విశాలాంధ్ర-విజయవాడ: పాఠశాల విద్యా కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి ఐదు కంప్యూటర్ల ను విరాళంగా అందచేసారు. బుధవారం మధురానగర్‌లోని కేంద్రీయ విద్యాలయాన్ని కస్టమ్స్ కమిషనర్ నరసింహారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.విద్యార్థుల విద్యాభివృద్ధిని మెరుగుపరచటానికి, పాఠశాల శిక్షణా వేదికను బలోపేతం చేయడానికి స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన కంప్యూటర్లను విద్యాలయంకు అందజేశామని తెలిపారు.. ఇది విద్యార్థుల ప్రతిభ ను మెరుగు పరచడంతో పాటు పాఠశాల అభివృద్ధి లో నాణ్యమైన ప్రభావం చూపే అవకాశం వుందన్నారు. ఈ కార్యక్రమంలో కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ మిట్టపల్లి శ్రీనివాస్, అజీమ్ సూపరింటెండెంటు వేణు గోపాల్, సాధిక్ ఆలీ, కాకర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

(ఒరిజనల్ డాక్యుమెంటు నెం. 842 ఎస్.ఆర్.ఓ. విజయవాడ పోయినది)

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా తమిళనాడు రాష్ట్రం, కాంచీపురం, పల్లికరనయ్, నారాయణపురం, ఐ.ఐ.టి. కాలనీ, 1వ మెయిన్, డోర్ నెం. 1-4/2-11, ప్రస్తుతం నివాసం డోర్ నెం. 12 మరియు ప్రస్తుతం నివాసం హిమావ్రతి వీధి, కామకోటినగర్, విజయవాడ కాపురస్తులైన నా క్లయింట్ (లేట్) **లేళ్లపల్లి వెంకట కాశీ విశ్వనాథ శర్మ గారి కుమారుడు లేళ్లపల్లి శేషాచల రమేష్ గారి** సంతానుపి పొంది, వారి తండ్రిగారు అయిన (లేట్) లేళ్లపల్లి సీతారామస్వామి గారి కుమారుడు లేళ్లపల్లి వెంకట కాశీ విశ్వనాథ శర్మ గారు, వారి జీవితకాలంలో **15-03-1974**వ తేదీన విజయవాడ కాపురస్తులు (లేట్) లేళ్లపల్లి రామకృష్ణయ్య గారి కుమారుడు సీతారామస్వామి గారి వలన విక్రయ దస్తావేజు ద్వారా క్రయం పొంది, దానిని విజయవాడ జాయింటు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో 1వ పుస్తకం, 1239 వాల్యూం, 190 ఋ 192 పుటలలో **దస్తావేజు నెం. 842/1974**గా రిజిస్టరు కాబడిన స్థిరాస్తి విజయవాడ దుర్గాపురం, చామర్తివారి వీధి, యన్.టి.యస్.నెం.20, రెవిన్యూ వార్డు నెం. 14, బ్లాకు నెం.34, **పాత అసెస్మెంటు నెం. 15513, కొత్త అసెస్మెంటు నెం.1073046179**, పాత డోర్ నెం. 24-22-11, కొత్త డోర్ నెం.24-22- 14ల్లు దాఖలా చ.గ. 223.0లు స్థిరాస్తి, యిందు గల గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ ఆర్.సి.సి. డాబా యింటిని స్వాధీన పర్చుకొని అనుభవిస్తూ, ఆ దరిమిలా నా క్లయింట్ తండ్రిగారైన లేళ్లపల్లి వెంకట కాశీ విశ్వనాథ శర్మ గారు 10-09-2005వ తేదీన మరియు వారి భార్య అయిన లేళ్లపల్లి లక్ష్మీ బాల 21-01-2007వ స్వర్గస్తులైనారు, వారల యిద్దరి మరణానంతరం నా క్లయింట్ మరియు వారి తోబుట్టువులు కలసి జాయింటుగా స్వాధీన పర్చుకొని పన్నులు చెల్లించుకొంటూ అనుభవిస్తూ యున్నారు. అయితే పై స్థిరాస్తి ఎస్.ఆర్.వో. విజయవాడ నందు రిజిస్టరు కాబడిన **ఒరిజనల్ డాక్యుమెంటు నెం. 842/1974** పోయినది. ఈ పై స్థిరాస్తికి సంబంధించిన డాక్యుమెంటును ఎక్కడా డిపాజిట్ చేసి యుండలేదనియు, డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్స్‌గా ఎవ్వరికి హామీ యిచ్చియుండలేదనియు, ఏ విధమైన బాకీలు తీసుకొని యుండలేదనియు తెలియపర్చుచున్నాము మరియు నా క్లయింట్ మరియు వారి తోబుట్టువులు కలసి, వారిలో ఒకరి పేర రిజిష్టరు చేయుటకు పూర్తి అధికారములు కలిగి యున్నారు. ఒకవేళ ఎవరికైనా పై డాక్యుమెంటు దొరికిన యెడల వాటిని ఈ క్రింది చూపబడిన చిరునామాలో గాని లేదా లేక స్వయంగా గాని అప్పగించగలరు మరియు అలా గాక పై వాటిని ఎవరైనా దుర్వినియోగం చేసిన అది యిందు మూలంగా చెల్లనేరవు మరియు నా క్లయింట్లు ఏ విధంగాను బైండ్ చేయబడరు. ఒకవేళ ఎవరికైనా ఈ ఆస్తిపై ఎలాంటి ఆక్షేపణలు వున్నయెడల, ఈ తేది లగాయతు 7 రోజులలో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు. కావున ఆ తదుపరి వచ్చు ఫిర్యాదులు క్లయింట్లు ఏ విధంగాను బైండ్ చేయబడరని యిందు మూలముగా తెలియపర్చుచున్నాను.

G.SIVA PRASADA RAJU,
B.Com., B.L.,
ADVOCATE & NOTARY
Regd.No: 5758
23-5-6, Vandanapu Vari Street,
Satyanarayanapuram, VIJAYAWADA-520 011.
Cell: 99480 84840

ఇంతేరు గ్రామపంచాయితీ కార్యాలయము

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, కృత్తివెన్ను మండలం, **ఇంతేరు** గ్రామపంచాయితీ నందు 2025-26 సంవత్సరమునకు అనగా **01-04-2025 నుండి 31-03-2026 వరకు** ఈ క్రింది ఉదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు వ్యక్తిగత సేవలు అవసరమైనందున సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు **తేది.11-04-2025 మధ్యాహ్నం 02.00 గంటల వరకు** గ్రామ పంచాయితీ కార్యాలయము నందు స్వీకరించబడును. అదే రోజు **మధ్యాహ్నం 03.00 గంటల** హాజరైన టెండరుదారుల సమక్షంలో మా ద్వారా గాని లేదా మేము నియమించిన వారి ద్వారాగాని సీల్డు టెండర్లు తెరవబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు నిర్ణయించిన ధరావతు చెల్లించి టెండర్లలో పాల్గొనవలెను. షరతులు ఇతర వివరములు కొరకు కార్యాలయం పనివేళలయందు వచ్చి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనివివరములు	కావలసినవారి సంఖ్య	చెల్లించవలసిన ధరవతు
1.	ఎలక్ట్రీషియన్	ఒక వ్యక్తి	రూ. 2000/-లు
3.	స్వీపర్	ఒక వ్యక్తి	రూ. 2000/-లు

నోట్: 1) టెండర్లు అమోదించుటకు, తిరస్కరించుటకు, నిలుపదల చేయుటకు పంచాయితీ కార్యదర్శివారికి పూర్తి అధికారము కలదు. 2) పంచాయితీ నిధుల నిల్వలను బట్టి మాత్రమే చెల్లింపులు చేయబడును. 3) గ్రామ పంచాయితీ నికర ఆదాయంలో 30 శాతం మాత్రమే సదరు పనివారి చెల్లింపులకు అర్హత కలదు. 4) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పెదశింగు మోకమ్మ, సర్పంచ్, ఇంతేరు గ్రామపంచాయితీ — బస్వాని సునీత, కార్యదర్శి, ఇంతేరు గ్రామపంచాయితీ

పడతడిక గ్రామపంచాయితీ కార్యాలయము

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, కృత్తివెన్ను మండలం, **పడతడిక** గ్రామపంచాయితీ నందు 2025-26 సంవత్సరమునకు అనగా **01-04-2025 నుండి 31-03-2026 వరకు** ఈ క్రింది ఉదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు వ్యక్తిగత సేవలు అవసరమైనందున సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు **తేది.11-04-2025 మధ్యాహ్నం 2.00 గంటల వరకు** గ్రామ పంచాయితీ కార్యాలయము నందు స్వీకరించబడును. అదే రోజు **మధ్యాహ్నం 3.00 గంటలకు** హాజరైన టెండరుదారుల సమక్షంలో మా ద్వారా గాని లేదా మేము నియమించిన వారి ద్వారాగాని సీల్డు టెండర్లు తెరవబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు నిర్ణయించిన ధరావతు చెల్లించి టెండర్లలో పాల్గొనవలెను. షరతులు ఇతర వివరములు కొరకు కార్యాలయం పనివేళలయందు వచ్చి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనివివరములు	కావలసినవారి సంఖ్య	చెల్లించవలసిన ధరవతు
1.	పిడబ్ల్యూ స్కీం ఆపరేటర్	ఒక వ్యక్తి	రూ. 2000/-లు
2.	ఎలక్ట్రీషియన్	ఒక వ్యక్తి	రూ. 2000/-లు
3.	స్వీపర్	ఒక వ్యక్తి	రూ. 2000/-లు

నోట్: 1) టెండర్లు అమోదించుటకు, తిరస్కరించుటకు, నిలుపదల చేయుటకు పంచాయితీ కార్యదర్శివారికి పూర్తి అధికారము కలదు. 2) పంచాయితీ నిధుల నిల్వలను బట్టి మాత్రమే చెల్లింపులు చేయబడును. 3) గ్రామ పంచాయితీ నికర ఆదాయంలో 30 శాతం మాత్రమే సదరు పనివారి చెల్లింపులకు అర్హత కలదు. 4) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మండపాటి ప్రదీప్‌కుమార్, సర్పంచ్, పడతడిక గ్రామపంచాయితీ — ముక్కు చిరంజీవి, కార్యదర్శి, పడతడిక గ్రామపంచాయితీ

సీఆర్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం

ట్రస్ట్ కోశాధికారి హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ

విశాలాంధ్ర-చల్లపల్లి : చంద్ర రాజేశ్వరరావు జీవితం నేటితనానికి ఆదర్శనీ యమని ట్రస్ట్ కోశాధికారి హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ పేర్కొన్నారు. కృష్ణా జిల్లా చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో సిఆర్ 31వ వర్ధంతి బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పాతికేళ్లకుపైగా పనిచేసిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఈ ప్రాంత వాసి కావడం గర్వకారణం అన్నారు. దేశమే కుటుంబంగా, ప్రజలే సర్వస్వంగా జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా కొనియాడారు. సంపన్న కుటుంబంలో పుట్టి పార్టీ కోసం, ప్రజల కోసం సర్వస్వం త్యాగం చేసిన ఆదర్శ కమ్యూనిస్టు సీఆర్ నిరాడంబర జీవితం నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శనీయమన్నారు. మారు మూల గ్రామమైన మంగళాపురంలో పుట్టిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ప్రపంచ స్థాయి నేతగా ఎదిగారన్నారు. ఉన్నత చదువు కోసం బెనారస్ వెళ్లిన సీఆర్ అక్కడే ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితపరిచి ఉద్యమించారన్నారు. స్వగ్రామంలో జమీందారుల, భూస్వాముల దోపిడీకి గ్రామంలో ఉన్న ముదిరాజులు, వ్యవసాయ కూలీలు గురవటం ప్రత్యక్షంగా చూసి చలించిన రాజేశ్వరరావు అందరిని సంఘటిత పరచి పోరాటాలకు సన్నద్ధం చేసారన్నారు. చల్లపల్లి జమీందారు ఆక్రమణలో ఉన్న వేలాది ఎకరాలను పేదలకు పంపిణి చేసిన ఘనత రాజేశ్వరరావుకి దక్కుతుంద న్నారు. మంగళాపురంలో ప్రారంభమైన పోరాట ఉద్యమం దేశ వ్యాప్తంగా భూ పోరాటా లను ప్రభావితం చేసిందని గుర్తు చేశారు. నేటితరం రాజకీయ నాయకులు సీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి, సీఆర్ వికాస కేంద్రం ట్రస్ట్ సభ్యులు మేకా నరసింహారావు, కంఠంనేని జ్యోత్స దేవి, సీపీఐ నాయకులు అట్లూరి వెంకటేశ్వరరావు చంద్ర సుబ్బారావు, మాలెంపాటి కోటేశ్వరరావు, అల్లూరి బాబురావు, కొల్లూరి శ్రీధర్, నక్క శ్రీనివాసరావు, కొర్రపాటి ముఖర్జీ, సిద్దా బత్తుల బాలయ్య, సిద్దా బత్తుల వాసు, హేమార్జున, ఆర్ఎంపి శేషు, లంకా నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు

విశాలాంధ్ర-గన్నవరం : భారత స్వతంత్ర సమరయోధుడు భూ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు అని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు. గన్నవరం సీపీఐ కార్యాలయంలో బుధవారం చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి పెద్దు వాసుదేవరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలంలో పనిచేసే పనిచేసిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరి అన్నారు. సీఆర్ జీవితం ఒక విప్లవ ఇతిహాసం అని మహోన్నత మానవతా వాది అన్నారు. భారత రైతాంగం విముక్తి శ్రామిక ప్రజల కోసం పోరాడిన సి ఆర్ అన్నారు. దేశమే కుటుంబం గా ప్రజలే సర్వసరంగా జీవితాన్ని అంకితం చేసిన విప్లవ మూర్తి సి ఆర్ అన్నారు. సంపన్న కుటుంబం నుండి వచ్చి ప్రజల కోసం సర్వం త్యాగం చేసిన ఆదర్శ కమ్యూనిస్టు సీఆర్ అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్టవరపు విజయారావు, చాగంటి పాటి వెంకటేశ్వరరావు, నూతక్కి మోహనరవు, కట్టవరపు మోహన్‌రావు, చాగంటి పాటి అశోక్‌కుమార్, బొడ్డపాటి రాంబాబు, సాదిక్, సతీష్, నాగేశ్వరావు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధపోరాటంలో పోరాడిన సీఆర్

విశాలాంధ్ర-తిరువూరు: సీపీఐ అగ్రనాయకులు అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి బుధవారం సిపిఐ పార్టీ కార్యాలయం సుంకర వీరభద్రరావు భవన్లో అయిన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామ్యవాది, తెలంగాణా సాయుధ పోరాటంలో నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సుభాని, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు కార్పెంటర్ మీరా, ఆటో యూనియన్ (ఏఐటీయూసీ) ప్రెసిడెంట్ ఎస్ కే హసన్, బాణాల అశోక్, అయినాల ముత్తయ్య, కన్నయ్య, గురుబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి సీపీఐ కార్యాలయంలో ...

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి పెదపూడి సెంటర్లోనికాంచనరావు సీపీఐ కార్యాలయంలో బుధవారం సీపీఐ అగ్ర నాయకులు, సుదీర్ఘకాలం జాతీయ కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు (సి ఆర్) 31వవర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు కోసూరు వెంకట అప్పారావు, చందోలు నాగేశ్వరరావు, కూచిపూడి శాఖ కార్యదర్శి కొండా నాగేశ్వరరావు, మహిళా సభ్యురాలు పర్వతం శ్రీలక్ష్మి తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసివిప్లవ నివాళులర్పించారు.

పోరాటయోధులు చంద్ర రాజేశ్వరరావు : పరుచూరి

విశాలాంధ్ర-విజయవాడ: కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత భూపోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు స్థానిక ప్రజాశక్తి నగర్ చంద్ర గ్రంథాలయం నందు సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి అజయ్ కుమార్ తొలుత చంద్ర చిత్ర పటానికి పూల దండతో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లా కుగ్రామంలో పుట్టిన చంద్ర రాజేశ్వరరావు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం బాధ్యతలు నిర్వహించిన ఘనత ఉందని, తనకున్న ఆస్తిని పేదలకు పంచారని చల్లపల్లి జమిందారు వ్యతిరేక భూపోరాటంతో పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పార్టీలో అత్యున్నత స్థానంలో ఉన్నప్పటికీ క్రమశిక్షణ నిబద్ధత కలిగిన సామాన్య సభ్యునిగా నే జీవించేవారని ఆయన కాలంలో దేశంలో బీహార్, యుపీ వంటి రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేశారని అన్నారు. అరసం అరుణకుమార్, సీపీఐ నాయకులు కొడాలి ఆనందరావు మాట్లాడుతూ ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు పొందిన గొప్ప నాయకుడు అని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు పి భాను, కొల్లి రవి, ఉపాధ్యాయ సంఘం నాయకులు మరియదాసు, బి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ ఆశయ సాధనకు ముందుకు సాగాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం: చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధనే మన లక్ష్యంగా ముందుకు సాగాలని సీపీఐ సీనియర్ నాయకురాలు దేవాభక్తుని నిర్మల అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు 31 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిడంబరుడుగా ఆయన ప్రజల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తిని ఆమె కొనియాడారు. పార్టీకి 25 ఏళ్లు కార్యదర్శిగా చేసిన వ్యక్తిగా స్వతంత్ర సమరయోధుడిగా ఎంతో పోరాటపటము కలిగిన వ్యక్తిని ఆమె అన్నారు. దేశంలో మత తత్వ రాజ్యం ఏలుతుందని దీనిని తిప్పికొట్టేందుకు మనందరం సిద్ధంగా ఉండాలని ఆమె అన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిం మాట్లాడుతూ పార్టీ కోసం ఆయన ఆస్తి మొత్తాన్ని త్యాగం చేశారని, పార్టీ సిద్ధాంతాల కోసం అనేకమార్లు జైలు జీవితాన్ని కూడా అనుభవించారని, పేదల భూములు కోసం జమీందారులతో కూడా అనేక పోరాటాలు చేసి విజయం సాధించిన ఘనత ఆయనకి దక్కుతుందని ఆయన తెలిపారు. తొలుత సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యర్రం శెట్టి ఈశ్వరరావు, ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావు, అనగాని లక్ష్మి, షేక్ జానమ్మ, వెంకట నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి అందరి అభిమతం కావాలి

విజయవంతంగా ప్రపంచ నవకార్ మహామంత్ర దినోత్సవం.. భారీగా హాజరైన జైనులు

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: ప్రపంచ శాంతి ప్రజలందరి అభిమతం కావాలని అదే జైన మతం బోధిస్తుందని ప్రముఖ జైనగురువు ఆచార్య దేవేష్ శ్రీమద్ విజయ్ కుల్భోధి సూరీశ్వర్జీ అన్నారు. జైన సంఘాల అనుబంధ సంస్థ జితో విజయవాడ ఛాప్టర్ ఆధ్వర్యంలో ప్రపంచ నవకర్ మహామంత్ర దినోత్సవాన్ని విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ప్రపంచ వ్యాపితంగా పలు నగరాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని నరేంద్రమోడీ ఉపన్యాసాన్ని ఇక్కడ ప్రత్యక్ష ప్రసారం చేశారు. అనంతరం స్థానికంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జైనగురువు ఆచార్య దేవేష్ శ్రీమద్ విజయ్ కుల్భోధి సూరీశ్వర్జీ మాట్లాడతూ ప్రపంచంలోని మానవులందరూ ఎటువంటి కష్టనష్టాలు లేకుండా ఏ విధమైన ఇతిబాధలు లేని జీవితాలను గడపాలని ఈ సందర్భంగా భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. సంస్థ విజయవాడ చాప్టర్ చైర్మన్ కమలేష్ ఫోలముతో మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఢిల్లీలో ప్రత్యేక అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించారని వివరించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రాకేష్ జైన్, ప్రధాన కార్యదర్శి మనీష్‌జైన్, కోశాధికారి కుందన్మల్ గాంధీ, కార్యదర్శి, నవకార్ మహామంత్ర దినోత్సవ కన్వీనర్ ప్రవీణ్‌జైన్ రాంకా, కార్యదర్శి మనీష్ ఛాజ్జెడ్, మహిళా విభాగం చైర్మన్ కాజల్‌జైన్, చీఫ్ సెక్రటరీ ఛాయాజైన్, యువజన విభాగ చైర్మన్ రిషబ్‌జైన్, చీఫ్ సెక్రటరీ నిషా బాగ్రేచా తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలతో విద్యార్థులు ముందుకు సాగాలి

విశాలాంధ్ర - ఘంటసాల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని మచిలీపట్నం యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ కె వెంకట్ రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఘంటసాల మండలం శ్రీకాకుళం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహమునకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా రూ.40వేలు విలువైన ఇన్వర్టర్, వాటర్ ప్యూరిఫైయర్, 20 కుర్చీలను బుధవారం సాయంత్రం వార్డెన్ పీతల జ్ఞాన సుందరి సమక్షంలో అందించారు. రీజనల్ హెడ్ వెంకట్ రావు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు సామాజిక సేవలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించిన బ్యాంక్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉన్నత విద్యను అభ్యసించి భారత రాజ్యాంగాన్ని రాసి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ముందుగా ఎస్సీ హాస్టల్ కి అందించిన ఇన్వర్టర్, ప్యూరిఫైయర్ వాటర్ ఫిల్టర్, కుర్చీలను రిబ్బన్ కత్తిరించి మచిలీపట్నం రీజనల్ హెడ్ వెంకట్ రావు, డిప్యూటీ రీజినల్ హెడ్ కె. యు రామ లింగ రెడ్డి, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఉత్తమ కమ్యూనిస్టు యోధుడు చంద్ర రాజేశ్వరరావు

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసారాంబాబు

విశాలాంధ్ర - నరసరావుపేట : అమరజీవి ఉత్తమ కమ్యూనిస్ట్, భారత స్వాతంత్ర్య సమర యోధుడు సౌమ్యవాది, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి నిజాం పాలనకు వ్యతిరేకంగా రైతులు , కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసారాంబాబు, నరసరావుపేట నియోజక వర్గ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు కొనియాడారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, సీపీఐ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సత్యనారాయణ రాజు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు సీపీఐ పార్టీ ప్రధాన కార్యదర్శిగా 28 సంవత్సరాల పాటు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ఉత్తమ కమ్యూనిస్టుగా సేవలందించారని తెలిపారు. చంద్ర రాజేశ్వర రావు అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడుగా కూడా పనిచేసే రైతుల తరఫున ఎన్నో పోరాటాలు చేశారని వారు గుర్తు చేశారు. దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల పై దాడులు జరిగితే వెంటనే స్పందించి స్వయంగా వెళ్లేవాడని, ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఐక్య కార్యా చరణ ముందుకు సాగాలని కోరుకునేవాడని వారు తెలిపారు. అలాంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి అడుగుజాడల్లో నడవాలని వారు యువ కమ్యూనిస్టులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, తాడికొండ ఏరియా సెక్రెటరీ ముప్పాళ్ళ శివశంకర్రావు, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ కె చిన్న జాను సైదా, చావా వెంకటేశ్వర్రావు, వెంకటరావు, దీనమ్మ, మాధవ రావు, కాసా వీరయ్య ,కొండలు పాల్గొన్నారు.

ఉత్తమ కమ్యూనిస్టు చంద్ర రాజేశ్వరరావు : సీపీఐ

విశాలాంధ్ర - మంగళగిరి : అమరజీవి ఉత్తమ కమ్యూనిస్ట్, భారత స్వాతంత్ర్య సమరయోధుడు సౌమ్యవాది, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి నిజాం పాలనకు వ్యతిరేకంగా రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య కొనియాడారు. మంగళగిరి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి, పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం వద్ద గల చంద్ర రాజేశ్వరరావు విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు సీపీఐ ప్రధాన కార్యదర్శిగా 28 సంవత్సరాల పాటు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ఉత్తమ కమ్యూనిస్టుగా సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జవ్వాది సాంబశివరావు, పంతగాని మరియదాసు, వి.సాంబశివరావు, గండికోట దుర్గారావు, పాలెం నాసరయ్య, ఆర్లల వెంకట్రామయ్య, టి.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెదకాకానిలో చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి

విశాలాంధ్ర - పెద కాకాని : సీపీఐ అగ్రనేత, పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి సందర్భంగా పెదకాకాని గ్రామ సీపీఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు జమీం దారీ కుటుంబంలో జన్మించినప్పటికీ ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ ఆశయా లను అందిపుచ్చుకొని, ఆనాటి జమీందారీ వ్యవస్థ, పెత్తందారీ వ్యవస్థలను ఎదిరించి తన ఆస్తులను సైతం ప్రజలకు పంచి పెట్టారన్నారు. సీపీఐ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై, దున్నేవాడిదే భూమి, పండించేవాడు వాడే ఆసామి అనే నినాదంతో దేశవ్యాప్తంగా భూ పోరాటాలు కొనసాగించి తాను సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో అనేకమంది పేదలకు పంట భూ ములు, బంజర భూములు ఇళ్లస్థలాలకు పంచి ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, రామిశెట్టి శ్రీనివాసరావు, దర్శి లింగారావు, ఏలియా, మస్తాన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి

కలెక్టర్ పి.అరుణ బాబు

విశాలాంధ్ర - నరసరావుపేట : ప్రభుత్వ పాఠశాలలో రానునున్న విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ గతంలో కంటే ఎక్కువగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ బాబు అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని పి.జి.ఆర్.యస్ హాలులో మండల విద్యా శాఖాధికారులు, ఐ.సి.డి.యస్ సూపర్ వైజర్లతో విద్యా శాఖ ఆధ్వర్యములో ప్రభుత పాటశాలలో అడ్మిషన్స్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరములకన్నా 2025- 2026 సంవత్సరములో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ పెరిగేల చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి శెలవుల దృష్ట్యా పాటశాలలు మూసే నాటికి సమావేశాలు నిర్వహించుకొని లక్ష్యాలను నిర్దేశించుకో వలన్నారు. ఐ.సి.డి.యస్ సిబ్బంది పిల్లల అడ్మిషన్స్ విసయము లో సహకారం అందించాలన్నారు. ఆధార్ లేకుండా బర్త్ సర్టిఫికేట్ లు ఉన్న వారికి వెంటనే ఆధార్ కార్డులు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖాధి చంద్రకళ ఐ.సి.డి.యస్ పే.డి. ఉమా దేవి, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి

విశాలాంధ్ర - పొన్నూరు : స్వాతంత్ర సమరయోధుడు, భూ పోరాట యోధుడు, ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు గ్రహీత, ఉత్తమ కమ్యూనిస్టు, సీపీఐకి ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చంద్ర రాజేశ్వరరావు అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. పొన్నూరులో స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రాజేశ్వరరావు 31వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్ర రాజేశ్వరరావు 1914 జూన్ 6వ తేదీన రంగనాయకమ్మ సుబ్బయ్యలకు కృష్ణా జిల్లాలోని మంగళాపురం గ్రామంలో జన్మించారన్నారు. బందరులో చదువుకునే రోజుల్లో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఇంటర్మీడియట్ అయిన తర్వాత ఉత్తరప్రదేశ్‌లోని బెనారస్ యూనివర్సిటీలో వైద్య విద్య అభ్యసించడానికి వెళ్లిన రాజేశ్వరరావు ఆ యూనివర్సిటీలో చదివే రోజుల్లోనే కమ్యూనిజం వైపు ఆకర్షితులయ్యారన్నారు. అక్కడే 25 మందితో కలిసి యంగ్ కమ్యూనిస్టు లీగ్ ఏర్పాటు చేశారని, వైద్య విద్యను పూర్తి చేయకుండానే పార్టీ కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొన్నారు. తెలంగాణలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి పది వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమానికి ట్రేడ్ యూనియన్ నాయకులు నరసింహారావు అధ్యక్షత వహించగా ఎస్కే రసూల్, ఆదియ అత్యాల జాన్, కుమ్మరిగుంట సామెల్, కోట నరసింహారావు, షేక్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటయోధుడు చంద్ర రాజేశ్వరరావు

విశాలాంధ్ర - దాచేపల్లి : దేశంలో కార్మికుల హక్కుల కోసం చంద్ర రాజేశ్వరరావు ఎంతో పోరాడినట్లు సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు. నారాయణ పురంలోని పార్టీ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి సభను బుధవారం నిర్వహించారు. ఈ సభకు రమణారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. పార్టీ సీనియరు నాయకుడు తెలనాకుల సత్య నారాయణ మాట్లాడుతూ 28 సంవత్సరాల పాటు పార్టీ జాతీయ కార్యదర్శిగా ఉన్న చంద్ర దేశ వ్యాప్తంగా ఉన్న లక్షలాది ఎకరాల భూములను నిరు పేదలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. పార్టీ కోసం, ప్రజల కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయ దన్నారు. తొలుత ఆయన చిత్ర పటానికి తెలనాకుల సత్యనారాయణ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తమ్మిశెట్టి శ్రీరాములు, పత్తిపాటి నాగరాజు, ఎడ్ల భాస్కర్, మురికిపూడి సర్వయ్య పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు ' సీఆర్'

విశాలాంధ్ర- పెద కూరపాడు : భూ పోరాట యోధుడు, సీపీఐ అగ్ర నాయకులు, అమరజీవి చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పెదకూరపాడు నియోజవర్గ సిపిఐ కార్యదర్శి మున గోటి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్లూరు పార్టీ కార్యాలయంలో బుధవారం స్వాతంత్ర్య సమరయోధులు, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర రావు 31 వ వర్ధంతి సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు మానికొండ డాంగే, ఇతర నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ సంపన్న కుటుంబంలో పుట్టి పేదలు, అనగారిన వర్గాల కోసం ఎర్రజెండా చేతబూని యావదాస్తిని పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాలను పేదలకు పంచి భూపోరాటాల ముద్దుబిడ్డగా పేరు గడించారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చల్లపల్లి పానయ్య, దొడ్డ రాజు, జన్నుపాల కోటేశ్వరావు, షేక్ సుభాని, బి వసంతరావు, దేవ సహాయం, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ ఆశయ సాధన కోసం కృషి

విశాలాంధ్ర- తాడేపల్లి : ఆదర్శ కమ్యూనిస్టు చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) అని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి ముసునూరు సుహాస్ అన్నారు. తాడేపల్లి సీపీఐ కార్యాల యంలో(నీలం రాజ శేఖర్ రెడ్డి భవన్‌లో) స్వాతంత్ర్య సమరయో ధులు, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు మానికొండ డాంగే, ఇతర నాయకులు ముందుగా సీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల కాశయ్య, ముసునూర్ సుహాస్ మాట్లాడుతూ భూపోరాట యోధుడు, సీపీఐ అగ్రనాయకులు చంద్ర రాజేశ్వర రావు ఆశయ సాధన కోసం కృషి చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్య దర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు డాంగే, మునగాల రామారావు, షేక్‌కాశీం, షేక్ బాషా, ప్రసన్న కుమార్, ప్రశాంత్ రాజు పాల్గొన్నారు.

పూలే విగ్రహానికి రంగులు వేయాలి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: స్థానిక హిందూ కాలేజీ సెంటర్‌లోని మహాత్మ జ్యోతీ రావుపూలే విగ్రహాన్ని మరమ్మతులు చేసి రంగులు వేయాలని, పూలే విగ్రహం పక్కనే సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఐలాండ్ నిర్మించాలని, మహాత్మ జ్యోతిరావు పూలే భవనానికి గతంలో కేటాయించిన స్థలంలో వెంటనే భవ నాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే గల్లా మాధవికి వినతిపత్రం అందిం చారు. గల్లా మాధవి స్పందిస్తూ ఉన్నతాధికారులతో మాట్లాడి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు.

జగన్ వ్యాఖ్యలు ఖండించిన కాళహస్తి సత్యనారాయణ

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : పోలీసులపై మాజీ సీఎం వైఎస్ జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఏపీ రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ బుధవారం ఒక ప్రక టనలో తీవ్రంగా ఖండించారు. గతంలో అనేక మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పాలించినా, ఈ తరహా భాష ఎవరు వాడలేదన్నారు. జగన్ వ్యాఖ్యలు పోలీసు సిబ్బంది మనో భావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్న ఆయన, అధికారులు తప్పు చేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి అధికా రులు కోరే అవకాశం ఉంటుందన్నారు. జగన్ వాడిన భాషను ఎవరు హర్షించరని, ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా ఎవరి నీతూలనాడి మాట్లాడకూడదని స్పష్టం చేశారు. జగన్ మాటలు పోలీసు వ్యవస్థను కించపరిచే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పెమ్మసాని చొరవతో బస్ రూట్ పునరుద్ధరణ

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: పెదపలకలూరు, పేరేచర్ల మీదుగా గుంటూరు-విజయవాడ రాకపోకలకు వీలుగా పేరేచర్ల నుంచి పల్లె వెలుగు బస్సు రూట్ లను పునరుద్ధరించాలని అని ఆదేశించిన కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో ఆర్టీసీ అధికారులు పేరేచర్ల నుంచి గుంటూరు-విజయవాడకు ప్రత్యేక బస్సు రూట్ లను పునరుద్ధరించారు. పేరేచర్ల - పెదపలకలూరు ప్రజలు ఇటీవల మంత్రి పెమ్మసాని ని ఆయన కార్యాలయంలో కలిసి వినతులు సమర్పించారు. పేరేచర్ల నుంచి ఆర్టీసీ రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఉద్యోగాలు, పలు వ్యాపారాల నిమిత్తం గుంటూరు, విజయవాడకు రాకపోకలకు వీలుగా సహకారం బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆయా ప్రాంత ప్రజలు ఈ సందర్భంగా పెమ్మసాని ని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన పెమ్మసాని ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. పెమ్మసాని సూచనల మేరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన అధికారులు రోజుకు 15 ట్రిప్పులను నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఆయా బస్సు ట్రిప్పుల సమయాలను కూడా వెల్లడిస్తూ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.రవికాంత్ ఇటీవలే ప్రకటన కూడా నిర్వహించారు.

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు నిరసనకు వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా మద్దతు

విశాలాంధ్ర - పొన్నూరు : పట్టణ అంజుమన్ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 11న జరిగే వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా అంజుమన్ కమిటీ పొన్నూరు ఆధ్వర్యంలో జరిగే నిరసన ర్యాలీకు వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా మద్దతు ప్రకటించింది. నిరసన, ర్యాలీకి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా పొన్నూరు నియోజకవర్గం కన్వీనర్ మహమ్మద్ ఖాసిం తెలిపారు. అలాగే ఈ ప్రదర్శనకు భారీగా తరలిరావాలని మద్దతు ప్రకటించాలని ప్రజలను ఆయన కోరారు.

ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజాదర్బార్ ను నిర్వహించారు. ప్రజలు, పార్టీ నేతల నుండి ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు. ప్రధానంగా మునిసిపాలిటిలో అవుట్ సోర్స్ ప్రాతిపదికన పనిచేసే పారిశుధ్య కార్మికులను తమ ప్రాంతానికి దూరంగా విధుల వేయటం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, తమను యథాస్థానంలో ఉంచేలా చేయాలనీ ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా ఏపీ కుమ్మరి శాలివాహన కమిటి సభ్యులు 'శాలివాహన చక్రవర్తి' విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ కోరుతూ వినతి పత్రం అందజేసారు. ప్రజలు తమ ప్రాంతాల్లో పలు సమస్యల గురించి వినతిపత్రాలు అందజేయగా వీటన్నిటి పరిశీలించి, త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మాధవి హామినిచ్చారు. తొలుత గుంటూరు కోరిటేపాడు రామాలయంలో శ్రీరాముల వారిని ఎమ్మెల్యే మాధవి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటంలో విషాదం

- అపార్ట్మెంట్ నిర్మాణం కోసం తీసిన గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

విశాలాంధ్ర - మంగళగిరి : తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఇప్పటం రోడ్డులో నిర్మిస్తున్న బహుళ అంతస్తులలో పనిచేస్తున్న కార్మికుల చిన్నారులు జలసమాధి అయిన సంఘటన ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల ప్రకారం ఇప్పటం ఒక బిల్డర్ కొంతమంది పోలీసులకు సంబంధించిన స్థలాన్ని తీసుకుని సుమారు 5 బ్లాక్ లు, 250 ఫ్లాట్లు నిర్మాణం చేస్తున్నాడు. ఈ పనులకోసం ప్రకాశం జిల్లా అద్దంకి నుండి వందల సంఖ్యలో కూలీలను తీసుకువచ్చారు. సోమవారం సాయంత్రం భారీగా వర్షం కురిసిన సమయంలో ఆ బహుళ అంతస్తుల బయట మురుగునీరు, ఇతర నీటిని నిల్వ చేసేందుకు పెద్ద పెద్ద గొయ్యిలు ఏర్పాటు చేశారు. ఈ నీటిగుంటలోకి ఇద్దరు చిన్నారులు జారి పడిపోయారు. అది గమనించిన కార్మికులు ఆ చిన్నారులను బయటకు తీసేందుకు ప్రయత్నించగా, బురదమయంగా ఉండడంతో ఆచిన్నారులు కనిపించలేదు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనపై పలువురిని విచారించగా ఇక్కడ చిన్నారులు మృతి చెందిన మాట వాస్తవమేనని,మురళి అనే మేస్త్రి వీరి తల్లిదండ్రులను కూలికి తీసుకు వచ్చారని తెలిపారు. ఎక్కడైనా, ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోయిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాల్సి ఉండగా అలాంటిది ఏమీ చేయకుండా మృతిచెందిన చిన్నారుల తల్లిదండ్రులపై దౌర్జన్యం చేసి, మృతదేహాలను ప్రత్యేక వాహనంలో అద్దంకి పంపిచారు.

పీఎఫ్ రీజనల్ కమిషనర్‌లను కలిసిన యూనియన్ నాయకులు

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు పీఎఫ్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రీజనల్ కమిషనర్ (ఆర్‌సీ)-1 ప్రస్టీ, రీజనల్ కమిషనర్ (ఆర్‌సీ) -2 తనైజీలను ఈపీఎఫ్ఓ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఏజే హుస్సేన్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఏసీ హెచ్ఆర్ఎం కె.సుభాష్‌ను కూడా కలిశారు. ఆదివారం ఉదయం జనరల్ బాడీ సమావేశం, వైద్య శిబిరం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆర్‌సీలను కలిసిన వారిలో అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాంకు ఎంపికైన విద్యార్థికి కలెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర - నరసరావుపేట : పాఠశాల విద్యార్థుల కోసం యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం పేరుతో బారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) యువికా- 2025 కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా దేశ వ్యాప్తంగా 350 విద్యార్థులను ఎంపిక చేసారు. ఏపీ నుండి 10 మంది ఎంపిక కాగా, వారిలో పల్నాడు జిల్లా, విజయపురి సౌత్ జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి పిల్లుట్ల వెంకట నాగరాజు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టర్ కార్యలములోని పిజిఆర్‌యస్ హాలులో జిల్లా కలెక్టర్ పి.అరణ్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా కలెక్టర్ అరుణ్ బాబు .వెంకట నాగరాజును అభినందించి మరింత ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో జిల్లా విద్యాశాఖాధికారి చంద్ర కళ, విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యాసాగర్‌కు ఆయుర్వేద రత్న

విశాలాంధ్ర - చిలకలూరిపేట : పట్టణానికి చెందిన ఆయుర్వేదవైద్యుడు విద్యాసాగర్‌కు ఆయుర్వేదరత్న అవార్డు లభించింది. ఆర్థరైటిస్, గైనిక్ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు ఆయనకు ఈ పురస్కారం లభించింది. తిరుపతిలోని ఎస్వీ యూనివర్శిటీ, అఖిల భారత పారంపర్య వైద్య మహాసంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సాంప్రదాయ ఔషద, ఆధునిక పరిజ్ఞాన సహజ ఆరోగ్య రక్షణ సమగ్రత సమ్మేళన కార్యక్రమంలో విద్యాసాగర్‌కు ఈ పురస్కారం అందించారు. ఈ సందర్బంగా విద్యాసాగర్‌ను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

ప్రభుత్వ సర్వేల నమోదు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - దుర్గి : ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సర్వేలన్నిటినీ సకాలంలో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఎంపీడీవో శివప్రసాద్ ఆదేశించారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన మండల పరిధిలోని ఓబులేశునిపల్లె, ముటుకూరు గ్రామ సచివాలయాల పరిధిలో సర్వేల నమోదు ఏవిధంగా జరుగుతుందో సచివాలయాల సిబ్బందితో వెళ్ళి పరిశీలించారు. వర్క్ ఫ్రమ్ హెూం, ఛిల్డ్రన్ విత్ అవుట్ ఆధార్ సర్వేలు తోపాటు మిగతా అన్ని సర్వేలు గురువారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

ఆర్జీవీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ప్రముఖ సినీ దర్శ కులు ఆర్జీవి మాటలు రోజురోజుకు శృతి మించిపోతున్నాయని, ఆయన మాటలు సామాజిక ఉగ్రవాదాన్ని తలపించేలా ఉన్నాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థా పక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేశారు. భారతీయులు అమితంగా విశ్వసించే రామాయణ, మహాభారతాల పట్ల వ్యంగ్యంగా మాట్లాడటం భారతీయుల మనో భావాలను గాయపరుస్తున్నట్లు ఉన్నాయని దుయ్యబట్టారు. ఆయన మాటలు భారతీయ సైనికుల ఆత్మకైర్యాన్ని దెబ్బతీసే విధంగాను, సైనికుల మనోభావాలను బాధించే విధంగానూ ఉన్నాయని, భారతీ యులు ఆరాధ్య దైవంగా పిలిచే పరమ శివుడిని వ్యంగ్యంగా మాట్లాడటం, అలాగే సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, సరస్వతి మాత, మానవ సంబంధాల గురించి తప్పుగా మాట్లాడటం తగదని హెచ్చరించారు. ఆయన మాట్లాడిన మాటలు సామాజిక భద్రత..మత ఘర్షణలకు తావి చ్చేలా ఉన్నాయని, ఆర్జీవీ అప్‌లోడ్ చేస్తున్న సంఘ విద్రోహ వీడియో లను కొన్ని ఉగ్రవాద సంస్థలు ఉగ్రవాద కార్యకలాపాలకు ముడి సరుకుగా మార్చుకునే ప్రమా దం ఉందని ఆయన సూచించారు. తక్షణమే ప్రభుత్వం సామాజిక భద్రతను గుర్తించి శాంతి భద్రతలను కాపాడే దిశగా ఆర్జీవిపై 153-ఏ, 153-బి, 504, 506, 150-బి ఐపీసీ, 67 ఐటీ యాక్ట్-2000 చట్టాల ప్రకారం చర్యలు చేపట్టి శాంతి భద్రతలను కాపాడాలని మేడా శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

CHANGE OF NAME

I, **KOTHA SANKAR RAO** (Old Name), S/o. **Kotha Satyanarayana**, Resident of Door No:6-3-269, Mallika Nilayam Apartment, Flot Number 202, Opp: Kanyakaparameswari Temple, Narasaraopet, Palnadu District - 522601, Andhra Pradesh. I have changed my name as **KOTHA SANKARA RAO** (New Name) S/o. **Kotha Satyanarayana**. Hereafter my name is known as **KOTHA SANKARA RAO** (New Name) S/o. **Kotha Satyanarayana**.

టెండరు ప్రకటన

గుంటూరుజిల్లా, పెదకాకాని(మం), నంబూరు గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని **ది.17-04-2025** మధ్యాహ్నం గం॥**3-00**ల వరకు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం గం॥**4-00**ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలుచేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏకారణము తెలుపకయే టెండర్లు వాయిదావేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పనివేళల యందు సంప్రదించవచ్చును.

వ.నెం.	సప్లయిచేయవలసిన సామాను వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	2025-26వ సం॥నకు ప్రజారోగ్యసామానులు	రూ.500
2.	2025-26వ సం॥నకు పి.డబ్ల్యూ. యస్ సామానులు	రూ.500
3.	2025-26వ సం॥నకు ఎలక్ట్రికల్ సామానులు	రూ.500
4.	2025-26వ సం॥నకు స్టేషనరీ సామానులు	రూ.100
5.	2025-26వ సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు జెసిబి సరఫరా చేయుట కొరకు	రూ.100
6.	2025-26వ సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు రిక్షాలు కొనుగోలు చేయుట కొరకు	రూ.500
7.	2025-26వ సం॥నకు టెండరు పద్ధతిపై గ్రామమునందలి వీధికుక్కలు దూరము గా తరలించుటకు	రూ.100
8.	2025-26వ సం॥నకు టెండరుపద్ధతిపై గ్రామమునందలి కోతులుతరలించుటకు	రూ.100
9	2025-26వ సం॥నకు టెండరు పద్ధతిపై పి.డబ్ల్యూ.యస్ స్కీము మోటార్లు రిపేరు	రూ.100
10.	2025-26వ సం॥నకు టెండరు పద్ధతిపై రిక్షాలు రిపేరు.	రూ.100
11.	2025-26వ సం॥నకు టెండరు పద్ధతిపై ట్రాక్టర్లు రిపేరు.	రూ.100
12.	2025-26వ సం॥నకు సిమెంటు బల్లలు సరఫరా	రూ.100
13.	2025-26వ సం॥నకు ప్లాస్టిక్ డస్ట్బిన్లు చిన్నవి, పెద్దవి సరఫరా	రూ.100
వ.నెం.	**2025-26వ సం॥నకు టెండరు పద్ధతిపై కావలసిన వ్యక్తుల సేవలు**	చెల్లించవలసిన ధరావత్తు
1.	స్వీపరు కం డ్రైయిన్‌క్లీనర్లు - 38 (ముప్పది ఎనిమిది)	రూ.100
2.	ఎలక్ట్రిషియన్లు - 2 రెండు	రూ.100
3.	పి.డబ్ల్యూ.యస్ స్కీము వర్కర్లు - 6 ఆరు	రూ.100
4.	పైపులైను ఫిట్టర్ - 3 మూడు	రూ.100
5.	కార్యాలయపు నైట్ వాచ్‌మెన్ - 1 ఒకటి	రూ.100
6.	ఆర్.ఓ.ప్లాంట్ వర్కర్లు - 2 రెండు	రూ.100
7.	ట్రాక్టరు డ్రైవర్లు - 3 మూడు	రూ.100

తేది: **09-04-2025**
ప్రదేశము : నంబూరు

(సం॥)యం. శ్రీనివాసరావు
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, నంబూరు

వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - దాచేపల్లి : ఏపీ వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు ఓబులాపురం రమాదేవి బుధవారం దాచేపల్లి వచ్చారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పిల్లి యజ్ఞ నారాయణ తాజాగా ఆమెను నియమించారు. ఈ నేపధ్యంలో దాచేపల్లి వచ్చిన ఆమెను అనంత నరసింహారావు, తిరుమలవరపు సైదారావు, కొలారు సురేష్ తదితరులు అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అదే విధంగా తన దృష్టికి కూడా తీసుకురావాలని ఆమె వినియోగదారులను కోరారు.

వీఆర్ఏలకు వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర - పెదకూర పాడు : మండలంలో 20 గ్రామాల్లో ఉన్న వీఆర్ఏలకు వేత నాలు పెంచాలని వీఆర్ఏ సంఘం కార్యదర్శి బాజీ అన్నారు. బుధ వారం పెదకూరపాడు తహశీల్దారు ఎన్ ధనలక్ష్మికి వివిధ డిమాండ్లతో కూడిన పత్రాన్ని అందించారు. అనంతరం బాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు ఏ కార్యక్రమం వచ్చినా ప్రతి విషయానికి వీఆర్ఏలను పనికి పురమాయించటం అనేక రకాలుగా ఇబ్బందులు గురవుతున్నామని బాజీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ పోలీసులుగా గుర్తించి వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో శివరామకృష్ణ రాజేష్ ప్రసాద్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం

విశాలాంధ్ర - నరసరావు పేట : ప్రతీ ఒక్క మహిళ ఫోన్లో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందవచ్చుని నరసరావుపేట ఒన్‌టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై అరుణ వివరించారు. నరసరావుపేట సింధు స్కూల్లో విద్యార్థులకు శక్తి యాప్ గురించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, నివారించుటానికి ఉపయోగపడుతుందని వెల్లడించారు. జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ, గృహిణిలు విద్యార్థినిలు, బాలికలు వారి ఫోన్లలో ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి సహాయం, సహకారం పొందాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు. మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా వేల్పుల మహేష్

విశాలాంధ్ర - దాచేపల్లి : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల శాఖ అధ్యక్షుడుగా నగర పంచాయతీ పరిధిలోని నడికుడికి చెందిన వేల్పుల మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు పల్నాడు జిల్లా అధ్యక్షుడు మాతంగి సత్యానందం నుంచి బుధ వారం నియామకం ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ హక్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం సంఘీయులు పలువురు మహేష్ ను అభినందించారు.

కాంగ్రెస్ మైనారిటీ జిల్లా అధ్యక్షులుగా జబీవుల్లా

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షులుగా షేక్ జబీవుల్లా, నగర అధ్యక్షులుగా సయ్యద్ అస్గర్ అలీ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం పదవీ స్వీకరణ చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షులు చిలక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు బిళ్ళా సునీల్, డాక్టర్ రాచకొండ జాన్ బాబు, చుక్క చంద్రపాల్, సుధీర్, షేక్ కరీం, షేక్ బాషా, సయ్యద్ సుభాని, పలగాని రామకృష్ణ, మల్లెల మోషే, తిరుమల రావు, యేసు రాజు, హద్దు, నాగేశ్వరరావు, అడుసుమల్లి శ్రీనివాసరావు, గోల్డ్ జానీ, షేక్ ఖాదర్ బాషా, షేక్ జానీ, జాఫర్, ఆరిఫ్, ఇస్మాయిల్ బాబు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం-బనకచర్లతో చంద్రబాబు భగీరథ ప్రయత్నం : చీఫ్ విప్ జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నానికి శ్రీకారం చుడుతున్నారని, కరవు రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో ఇది తొలి అడుగుగా ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. ఆ దిశగా రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన జలహారతి కార్పొరేషన్‌తో దశాబ్దాల దాహార్తిని తీర్చే ప్రగతి యజ్ఞానికి నాంది పలికారన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు కోసం కంపెనీల చట్టం కింద వందశాతం ప్రత్యేక వాహక సంస్థగా జలహారతి కార్పొరేషన్‌పై ఏర్పాటుపై ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో స్పందించారు. పల్నాడు, ప్రకాశం, రాయలసీమ ప్రాంతాల్లో తరతరాలుగా పీడిస్తోన్న కరవును తీర్చే బృహత్తర ప్రాజెక్టుగా పోలవరం-బనకచర్ల అనుసంధానం రూపుదిద్దుకుంటోందన్నారు. అలాంటి గొప్ప లక్ష్యం సాధన కోసం జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పల్నాడు ప్రజల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అటు గోదావరి, ఇటు కృష్ణా నదుల జలాలతో రెండు పంటలు పండించుకుంటూ పల్నాడు ప్రాంతం పచ్చతోరణంగా మారనుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పల్నాడు దాహార్తిని తీర్చే ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిందని, రూ.80 వేల కోట్ల కు పైగా వ్యయంతో చేపట్టబోయే ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే, కరవు ప్రాంతాలైన పల్నాడు, ప్రకాశం, రాయలసీమలకు నీటి సమస్య శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రజా వేదిక లక్ష్యం

విశాలాంధ్ర - నరసరావుపేట : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు .స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ వినతులపై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు,కాలువల నిర్మాణం వంటి కనీస వసతుల పై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల నిర్వహణలో కఠినంగా ఉంటాం

కమిషనర్ పులి శ్రీనివాసులు

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో కఠినంగా ఉంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలోని శారదాకాలనీ, దుర్గానగర్, బస్టాండ్, ఓల్డ్ క్లబ్ రోడ్, గోరంట్ల, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో బుధవారం కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా చేయవచ్చని, అందుకు పిన్ పాయింట్‌గా పారిశుధ్య పనులు జరిగేందుకు తగిన కార్మికులు, పుష్ కార్ట్స్, వాహనాలు అందించామని తెలిపారు. అయినప్పటికీ కొందరు కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్ల పనితీరులో మార్పు లేదని, శారదా కాలనీ, దుర్గానగర్ ప్రాంతాల్లో రోజు ఇంటింటికి చెత్త సేకరణకు కార్మికులు రాని కారణంగా రోడ్ల మీద వ్యర్థాలు వేస్తున్నామని తెల్పడంతో సంబంధిత ఇన్‌స్పెక్టర్ పాలపర్తి వెంకటేశ్వర్లుని తక్షణం అక్కడి నుంచి బదిలీ చేయాలని సీఎంఓహెచ్‌ను ఆదేశించారు. బస్టాండ్, ఓల్డ్ క్లబ్ రోడ్‌లో ప్రతి కమర్షియల్ షాప్ డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, లేని వాటికి అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో సీఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎస్ఎస్ జి.ఐజాక్ పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చిలక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం నేతృత్వంలో ఎన్ఎస్‌యూఐ 55వ వ్యవస్థాపక దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బిళ్ళా సునీల్, డాక్టర్ రాచకొండ జాన్ బాబు, చుక్క చంద్రపాల్, సుధీర్, భాషా, తిరుమలరావు, ఏసు రాజు, హద్దు, మదన్, సుమంత్, సయ్యద్ సుభాని, జానీ, షేక్ జానీ, ఇస్మాయిల్ బాబు, పలగాని రామకృష్ణ, మల్లెల మోషే, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఖాదర్‌బాషా, అనీల్, జాఫర్ పాల్గొన్నారు.

నూతన బార్‌అసోసియేషన్‌కు ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ బార్ అసోసియేషన్ గతవారం నిర్వహించిన ఎలక్షన్‌లో నూతనంగా ఎన్నికైన సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదుల కోర్టు సిబ్బందికి, న్యాయవాద గుమస్తాలకు నూతన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీసాల శ్రీనివాసరావు, సెక్రెటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ పివి రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ, నీలం శేఖర్ బాబు, కోశాధికారి వరగాని శివ శంకర్ బాబు లను బార్ అసోసియేషన్ లోని సీనియర్, జూనియర్ న్యాయవాదులు అందరూ కలిసి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

గీతాంజలి స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక గీతాంజలి స్కూల్స్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ టి. క్రిష్ణ వేణి చిన్నారులకు కోర్స్ కంప్లీట్ చేసిన సందర్భంగా శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. చిన్నారులు ఎంతో ఇష్టంతో పూర్తి చేసిన కోర్సు నకు సంబంధించి వారికి ఇస్తున్న ఈ చిరు సత్కారం వారిలో స్ఫూర్తిని నింపి మరెన్నో ఉన్నత శిఖరాలను చేరుకునేలా ఒక ప్రోత్సాహం చేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ సాంప్రదాయ దుస్తులు ధరించి కోర్స్ కంప్లీటెడ్ సర్టిఫికెట్స్ మరియు ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యా సంస్థల డైరెక్టర్ వై. శేషగిరి రావు, కరస్పాండంట్ వై. లక్ష్మణ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఒక ప్రాణాన్ని నిలిపిన ప్రభుత్వ గుండె నొప్పి ఇంజక్షన్

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ సమీపంలోని పెద కంచర్ల గ్రామ రైస్ మిల్లుకు వడ్లతో విజయవాడ నుండి ఒక లారీ బుధవారం వచ్చింది. లారీ క్లీనర్ శివయ్యకు ఉదయం 8 గంటల సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గుండెనొప్పితో వచ్చారు. ఆరోగ్య కేంద్రం ఎన్‌ఎమ్ చందోలు నాగవాణి, సి. హెచ్. ఓ.ప్రమీల ప్రాథమిక చికిత్స అందించి హుటాహుటిన నాగవాణి తన సొంత కారులో తానే డ్రైవింగ్ చేసుకుంటూ వినుకొండ ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజాయక్ సిబ్బంది వెంటనే ఈ సి జీ, టీసి రక్త పరీక్షలు బీపీ చెక్ చేసి ప్రభుత్వం అందుబాటులో ఉంచిన 40 వేల రూపాయల గుండె నొప్పి ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలను కాపాడారు. అనంతరం ఎన్. ఎం నాగవాణి విషయాన్ని విజయవాడ లోని బంధువులకు సమాచారం అందించి, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం అంబులెన్సులో గుంటూరుకు తరలించారు. రోగి తరుపు బంధువులు, పెదకంచర్ల గ్రామస్తులు , రైస్ మిల్లు ఓనర్ శ్రీనివాసరావు ప్రభుత్వ వైద్య సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు.

గ్యాస్ ధర పెంపుపై సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : అమరజీవి చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) 31వ వర్ధంతి సందర్భంగా మండలంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు సీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక పెంచిన గ్యాస్ ధరపై బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి మల్లాయపాలెం సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. సామాన్యునిపై గుదిబండ మోపేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మండి పడ్డారు. గ్యాస్ సిలిండర్‌పై రూ.50లు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు రామిశెట్టి ఆదేశ్వర రావు మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర సరుకులు ధరల పెంపుతో సామాన్యుల నడ్డి విరిచిన కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై రూ.50లు పెంచి వారిపై మరింత భారాన్ని మోపిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో కట్టెల పొయ్యి వినియోగించే పరిస్థితులు వచ్చేలా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు రెంటాల కుమారి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జగన్నాథం, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు తన్నీరు ప్రభుదాసు, ప్రత్తిపాడు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు ముప్పాళ్ళ అమర లింగేశ్వర రావు, ప్రత్తిపాడు మండల సీపీఐ అధ్యక్షుడు అంకమ్మరావు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సన్మానం

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, అఖిల భారత పంచా యతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు సంయుక్త ఆధ్వర్యంలో ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ని సన్మానించారు. అడవి తల్లి బాట పేరుతో అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం అరకు వ్యాలీకి విచ్చేసిన సంద ర్భంగా అక్కడ రైల్వే గెస్ట్ హౌస్‌లో పవన్ కళ్యాణ్‌ను బుధ వారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ రోడ్ల నిర్మాణానికి శంఖు స్థాపన, ఉడెన్ బ్రిడ్జి శంఖు స్థాపన, సర్పంచుల సమస్యలపైన మంత్రివర్గంలో చర్చించి పరిష్కరించే దానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ వీఆర్ కృష్ణతేజ మైలవరపు, వెంకటకృష్ణ, మధుసూదన్, జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు, అల్లాబక్షు, ఆంధ్రాజు శ్రీనివాసరావు, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు పాల్గొన్నారు.

మహోన్నత మానవత్వానికి సంకేతం చంద్ర రాజేశ్వరరావు

విశాలాంధ్ర - తెనాలి : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రధాన కార్యదర్శిగా పాతికేళ్ళకు పైగా పనిచేసిన చంద్ర రాజేశ్వరరావు (సిఆర్) ఒక మహోన్నత మానవతా సంకేతం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇస్కఫ్ ప్రధాన కార్యదర్శి కాగితాల రాజేశ్వర్ నివాళులర్పించారు. తెనాలి, గాంధీనగర్, ఇస్కఫ్ సమావేశ హాలులో బుధవారం ఇండియన్ సొసైటి ఫర్ కల్చరల్ కో-ఆపరేషన్ అండ్ ఫ్రెండ్ షిప్ (ఇస్కఫ్) ఆధ్వర్యంలో జరిగిన చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. సభకు ఇస్కఫ్ గుంటూరు జిల్లా నాయకురాలు సి.శ్రీదేవి అధ్యక్షత వహించారు. రాజశేఖర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ భారత రైతాంగ విముక్తి కేతం శ్రామిక జనరణ సంగీతం, దేశమే కుటుంబంగా ప్రజలే సర్వస్వంగా జీవితాన్ని అంకితం చేసిన విప్లవ మూర్తి మానవతావాది సిఆర్ అన్నారు. పార్టీ కోసం ప్రజల కోసం సర్వస్వం త్యాగం చేసిన ఆదర్శ కమ్యూనిస్టు అన్నారు. సిఆర్ నిరాడంబర జీవితం అరమరికలు లేకుండా సూటిగా మాట్లాడే స్వభావం గల వ్యక్తి అన్నారు. కార్యదక్షత, మార్క్సిజం, లెనినిజం పట్ల అచంచల విశ్వాసం ఆయన్ని మహామనిషిగా తీర్చిదిద్దాయన్నారు. రచయిత, పత్రిక సంపాదకులు గోలి సీతారామయ్య మాట్లాడుతూ రాజేశ్వరరావు క్రమశిక్షణకు మారుపేరని ఆయన స్ఫూర్తిగా తీసుకొని నేటి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ముం దుకు సాగాలన్నారు. అధ్యక్షత వహించిన శ్రీదేవి ఆయన జీవిత విధానాన్ని క్లుప్తంగా వివరించారు. సభలో ఇస్కఫ్ నాయకులు కృష్ణ, సిహెచ్ అనూ రాధ, శ్రీలక్ష్మి, మౌనిక, కనపర్తి బెన హర్, జి.నరేం ద్రకుమార్, సిహెచ్. సూర్య, యం.వి.రఘునాధ రావు, కార్మికులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటిన వేములపల్లి శ్రీకృష్ణ

సిపిఐ మాజీ ఎమ్మెల్యే, ఇస్కఫ్ జాతీయ, అంతర్జాతీయ నాయకులు, కవి, సామాజిక ఉద్యమ కారుడు, "చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా" అనే గీతం తో తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటిన మహోన్నతుడు వేములపల్లి శ్రీకృష్ణ అని పత్రికా సంపాదకుడు గోలి సీతారామయ్య నివాళులర్పించారు. ఇస్కఫ్ కార్యాలయంలో ఇస్కఫ్ ఆధ్వర్యంలో వేములపల్లి శ్రీకృష్ణ 25వ వర్ధంతి సభ జరిగింది. సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు, ఇస్కఫ్ నాయకులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. అధ్యక్షత వహించిన సీతారామయ్య తన ప్రసంగంలో వేములపల్లి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యారని శాసనసభలో ప్రతిపక్ష నాయకునిగా ప్రజాసమస్యలను చాటిచెప్పి వాటిని పరిష్కరింప చేశారన్నారు. అధ్యక్షత వహించిన బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ గతంలో ఇస్కఫ్ ద్వారా ప్రపంచ దేశాలలో కూడా ఆ సంస్థ పురోభివృద్ధికి నిరంతరం కృషి చేశారన్నారు. తెనాలి కమ్యూనిస్టు పార్టీ కార్యాలయ నిర్మాణంలో తగిన సలహాలు యిచ్చారని పార్టీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి చట్టాన్ని నీరుగారుస్తున్న ప్రభుత్వాలు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు

విశాలాంధ్ర- పెదకాకాని : ఉపాధి చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు అన్నారు. పెదకాకాని మండలం కొప్పురావూరు, వెనిగండ్ల గ్రామాలలో ఉపాధి పనులను పరిశీలించి ఏపీడీ శివన్నారాయణను పని ప్రదేశాలలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి చట్టంలో పనిచేసిన కూలీలకు 15 రోజులలో కూలీ డబ్బులు ఇవ్వాలని చట్టం చెబుతున్నప్పటికీ చట్టాన్ని అమలు చేయక రెండు నెలలు గడుస్తున్న ప్పటికీ ఇప్పటివరకు పనిచేసిన ఉపాధి కూలీలకు డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. సంబంధిత డ్వామా పీడీ, ఏపీడీని వివరణ కోరగా నేనేమీ చేయలేను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయకపోవడం వలన మేము ఏమీ చేయలేని పరిస్థితి అని తెలియజేశారని అన్నారు. ఉపాధి కూలీలు రెండు నెలలు పనిచేసిన కూడా డబ్బులు ఇవ్వకపోవడం వల్ల కుటుంబాలు గడవక అప్పు పుట్టక చాలా ఇబ్బందులుపడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఉపాధి హామీ కూలీలకు గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న నిధులను మంజూరు చేసి పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించి పని ప్రదేశంలో గుడారాలు వేయించి శీతల పానీయములు, మజ్జిగ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూలీలందరినీ సమీకరించి భవిష్యత్తు ఉద్యమాలకు సన్నద్ధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

స్థలాలు పరిశీలన

విశాలాంధ్ర - తాడికొండ : ఈ నెల 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పొన్నెకల్లు రానున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు స్థలాలను పరిశీలించారు. సమావేశం జరగనున్న స్థలంలో ముళ్ళకంప పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాలను బాగు చేస్తున్నారు. హెలిపాడ్, బహిరంగ సభ వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. సీఎంఓ కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు వచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఓ నాగ సాయికుమార్, డీఎల్‌పీఓ కందిమల్ల శ్రీనివాసరావు, ఎంపీడీఓ కె.సమతా వాణి, తహశీల్దార్ మహెర్ కుమార్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకం-కెఎస్ సామాజిక దృక్పథం

- ప్రశంసించిన పలువురు వక్తలు

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : సమస్య ఏదైనా సవ్యంగా, సానుకూ లంగా స్పందించడమే తన నైజమని శాసన మండలి మాజీ సభ్యులు కెఎస్ లక్ష్మణరావు స్పష్టం చేశారు. ఆ లక్షణమే తనను సామాజిక, రాజకీయ రంగాలకు సంబంధించిన అన్ని వర్గాల వారితో మమేకం చేసినట్లు చెప్పారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు ప్రజా సంఘాలు, పలు వురు మేధా వులు, విద్యార్థి యువజన సంఘాల నేతలు మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావును ఘనంగా సత్కరించారు. బుధవారం స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయంలో రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ అటు జాతీయ, అంతర్జాతీయ అంశాలలో స్పష్టమైన అవగాహన కలిగిన మేథో వర్గంగా పరిగణింపబడుతూనే ఇటు నిఖార్సయిన ఉద్యమకారు డిలా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా వారి తరుపున గొంతెత్తి నినదించే మొదటి వరుస నేతల్లో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్న ఘనత కెఎస్ లక్ష్మణరావుకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు వి.లక్ష్మణరెడ్డి, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సీపీఎం నగర కార్యదర్శి నళినీకాంత్, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి గోరంట్ల వెంకట్రావు, నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధనుంజయరెడ్డి, సీపీఎం నేత భారవి, విశ్రాంత ప్రధాన అధ్యాపకులు డిఎఆర్ సుబ్రహ్మణ్యం, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి పార్కును ప్రారంభించిన మంత్రి లోకేష్

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి ఎస్ఎల్ఎన్ కాలనీ లో అభివృద్ధి చేసిన శ్రీలక్ష్మీ నర సిం హస్వామి పార్కు (ఎస్ఎల్ఎన్ పార్క్)ను మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు. 0.35 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ పార్క్ ను రూ.1.06 కోట్లతో అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా లోకేష్ స్థానికులతో మాట్లాడుతూ మంగళగిరి నియో జకవర్గంలో దాదాపు 30కి పైగా పార్కులు, చెరువులను దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. మంగళగిరిలోని టిడ్కో పార్క్ ను రూ.9 కోట్లతో అభి వృద్ధి చేయాలని నిర్ణయించాం, ఇందుకు సంబంధించిన పనులను కూడా ఈనెలలోనే ప్రారంభిస్తామని చెప్పారు. నులకపేట, చినకాకానిలో లేక్ పార్కులను కూడా అభివృద్ధి చేసి వాకర్స్ కి అందుబాటులోకి తెస్తామని లోకేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

గ్రామీణవైద్యులు గ్రామప్రజల ప్రాణదాతలు

విశాలాంధ్ర-బంటుమిల్లి: అత్యవసర సౌకర్యాలు కూడలేని మారు మూల గ్రామల ప్రజలకు తక్షణ ప్రాథమిక వైద్య సేవలందిస్తూ కుటుం బంలో ఫ్యామిలీ డాక్టర్లు గా గుర్తింపు పొందుతున్న గ్రామీణ వైద్యులు గ్రామ ప్రజల ప్రాణదాతలని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా, బంటుమిల్లి ఏరియా సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం కళ్యాణమండపం నందు బంటుమిల్లి ఏరియా సంఘాధ్యక్షులు డి రామ కృష్ణం రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా పాల్గొన్న పెడన నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ మాట్లా డుతూ గత 50 సంవత్సరములుగా కేవలం అనుభవ ప్రతిపాదికన మారుమూల గ్రామీణ ప్రాంతాలలో పేద, మధ్యతరగతి ప్రజానీ కానికి అత్యవసర పరిస్థితులలో తక్షణ ప్రాథమిక వైద్య సేవలందిస్తూ ప్రజల ఆదరాభిమానా లను పొందుతున్నారన్నారు. గతంలో గ్రామీణ వైద్యులు ఎటువంటి రవాణా సౌకర్యాలు లేని పొలాలు, చెరువుగట్లు, కాలువలు, వాగులు, వంకలు దాటుకుని ఏ ప్రాంతానికైనా సైకిల్ మీదో లేక కాలి నడకనో అర్ధరాత్రి, అపరాత్రి అనే తేడాలేకుండా రోగి ఉన్నచోటికి వెళ్ళి వారికి అత్యవసరమైన ప్రాథమిక వైద్యాన్ని అందించి మెరుగైన వైద్యం కోసం ఉన్నత వైద్యుల వద్దకు దగ్గరుండి పంపించి ప్రాణహాని లేకుండా చేసేవారన్నారు. నేడు ప్రభుత్వ, ప్రవేటు కార్పొరేట్ ఆసుపత్రులు ఉన్నప్ప టికీ గ్రామీణ వైద్యులకు ప్రజానీకం ఆదరణ తగ్గలేదన్నారు. గ్రామీణవైద్యులు ఎదుర్కోం టున్న సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామీణవైద్యుల సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్య క్షులు బి వెంకటరాజు శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ కు అందజేస్తూ సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఇంపీరియల్ హాస్పటల్ వైద్యులు రాయసం నరేష్, క్రిటికల్ కేర్ వైద్యులు కె శివరామకృష్ణ ప్రసాద్, కృత్తివెన్ను గ్రామీణ వైద్యులు, మాజీ జెడ్పీటీసీ ఒడుగు తులసిరావు, కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల నీటిసంఘం అధ్యక్షులు నెక్కంటి భాస్కరరావు, యేసుమల కొండ, రంగనాయకులు, పి రవీంద్ర, బి నాగ శ్యామలయ్య, పలుగ్రామాల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

విజయా అకాడమీలో ఇంగ్లీష్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర-చల్లపల్లి : ఆంగ్లంలో పట్టుసాధించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు) కోరారు. స్థానిక శ్రీవిజయా అకాడమీలో ఏర్పాటుచేసిన వివి. నాంచారయ్య ఇంగ్లీష్ ల్యాబ్‌ను లంకబాబు బుధవారం ప్రారంభించారు. నాంచారయ్య మాస్టారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. లంకబాబు మాట్లాడుతూ, సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు నాంచారయ్య మాస్టారి జ్ఞాపకార్థం ల్యాబ్ ప్రారంభించటం అభినంద నీయమన్నారు. పాఠశాల స్థాయిలో అరుదుగా ఉండే ఇంగ్లీష్ ల్యాబ్‌ను విజయా అకాడమీలో ఉన్నత ప్రమాణాలతో నూతన టెక్నాలజీ ఉపయోగించి ప్రారంభించటం సంతోషకరమన్నారు. కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, విశ్రాంత హెచ్ఎం కంఠంనేని కుటుంబరావు, గద్దె రఘురామారావు, ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, ఇంగ్లీష్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏసీ విభాగంలో పరిశ్రమ వృద్ధిని అధిగమించిన సామ్‌సంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వినియోగ దారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, జనవరి, మార్చి నెలల మధ్య ఎయిర్ కండిషనర్ల అమ్మకాలు రెండు రెట్లు పెరిగాయని, ఇది పరిశ్రమ వృద్ధి 20-25 శాతం కంటే ఎక్కువగా ఉందని తెలిపింది. పరిశ్రమలో అత్యుత్తమంగా ఉన్న వృద్ధి భారతదేశంలో క్యాలెండర్ సంవత్సరం మొదటి త్రైమాసికంలో సామ్‌సంగ్ 10 శాతం మార్కెట్ వాటాను పొందడంలో సహాయపడింది. పరిశ్రమలో వృద్ధికి తాము నాయకత్వం వహించబోతున్నామని, మెరుగైన వృద్ధితో తమకు మంచి మార్కెట్ వాటా కూడా ఉంటుందని విశ్వసిస్తున్నామని సామ్‌సంగ్ డిజిటల్ ఉపకరణాల వ్యాపారం వైస్ ప్రెసిడెంట్ ఘుఫ్రాన్ ఆలం అన్నారు.

పొగ రహిత దార్శనికత వైపు పురోగతిని వివరిస్తూ ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ నివేదిక

విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్) : ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంక్ తన ఆరవ వార్షిక సమగ్ర నివేదికను విడుదల చేసింది. ఇది కంపెనీ వ్యాపార పరివర్తనను, స్థిరత్వ డిస్‌క్లోజర్ 10వ ఏడాదిని సూచిస్తుంది. భాగస్వాములకు, ఇతర వాటాదారులకు దీర్ఘకాలిక విలువను అందించడంలో ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ నిరంతర పురోగతిని ఈ అధ్యయన పత్రం వివరిస్తుంది. దాని పొగ రహిత ప్రత్యామ్నాయాలు వీలైనంత త్వరగా సిగరెట్లను వాడుక నుంచి లేకుండా చేయాలనే దాని ఉద్దేశ్యాన్ని తదుపరి దశకు తోడ్కొని వెళుతుంది. "మా 2024 ఇంటిగ్రేటెడ్ నివేదిక ఐక్యూఓఎస్, వీవ్, జిన్ వాణిజ్యీకరణ 10వ వార్షికోత్స వాన్ని, ఆధునిక చరిత్రలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వ్యాపార పరివర్తనలలో ఒక దాన్ని సాధించే దిశగా మా ప్రయాణాన్ని గుర్తించే మైలురాయి ఏడాదిని జరుపుకుంటోంది" అని ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జాసెక్ ఓల్జాక్ అన్నారు.

నూతన శ్రేణి డిజైనర్ ఫినిష్‌లతో సౌందర్యాన్ని పునర్నిర్వచించిన బిర్లా ఓపస్ పెయింట్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆదిత్య బిర్లా గ్రూప్ గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌లో భాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్, భారతదేశంలో ప్రీమియం ఇంటీరియర్ డిజైనింగ్‌ను మార్చే రెండు ప్రత్యేకమైన, భవిష్యత్తుకు అనుగుణమైన కొత్త, వినూత్నమైన డిజైనర్ ఫినిష్ శ్రేణిని విడుదల చేసింది. లగ్జరీని పునర్నిర్వచించేలా రూపొందించిన ఈ నూతన శ్రేణి, తమ ఫ్రాంచైజీ స్టోర్‌లతో పాటు కంపెనీ యాజమాన్యంలోని కంపెనీ నిర్వహించే ఎక్స్‌పీరియన్స్ స్టోర్స్- బిర్లా ఓపస్ పెయింట్ స్టూడియోలను ప్రారంభించడం ద్వారా బ్రాండ్ తన రిటైల్ పాదముద్రను విస్తరించుకుంటోంది. ఇది వినియోగదారులు డిజైనర్ ఫినిష్ శ్రేణిని ప్రత్యక్షంగా చూసి తెలుసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. శ్రేణిలో డ్రీమ్ కలెక్షన్, టైమ్‌లెస్ కలెక్షన్ అనే రెండు కలెక్షన్లను బిర్లా ఓపస్ పెయింట్స్ పరిచయం చేస్తోంది.

వేసవిలో ప్రతి నీటి బొట్టు విలువైనదే

విశాలాంధ్ర-నందిగామ : వేసవిలో ప్రతి నీటిబొట్టు విలువైనదే అని మున్సిపల్ చైర్పర్సన్ మండల కృష్ణకుమారి అన్నారు బుధవారం పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో మంచినీళ్ల పైప్ లైన్ల ద్వారా రావడం లేదని హలో చైర్మన్ ద్వారా తెలుసుకున్న ఆమె వెంటనే స్థానిక 14 వార్డులో మంచినీరు ట్యాంకర్‌ను వెంటనే పంపించి ప్రజలకు అందుబాటులో ఉంచారు మంచినీటినీ వృధా చేయకుండా పట్టుకోవాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆధునిక మైకుసెట్ వితరణ

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళాపీఠానికి అవసరమైన వాటర్ ప్యూరిఫై, మైక్ సెట్, మిక్సర్, యాంప్లిఫైర్‌లను ప్రవాస భారతీయురాలు, కూచిపూడి నాట్యాచారిణి తురగాగీతా అపర్ణ బహుకరించారు. రూ.50 వేలు విలువ చేసేఈ పరికరాలను బహుకరించిన ఆమె ఔదార్యాన్ని తెలుగు విశ్వవిద్యాలయం ఆంధ్ర ప్రాంతప్రాంగణాలఓ ఎస్ డి ఆచార్య వి.నిరీక్షణ బాబు, నాట్య కళాపీఠం ప్రధాన ఆచార్యులు (పూర్తి అదనపు బాధ్యతలు) డాక్టర్ ఎం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ కళారత్న డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపుశ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని (సంగీతం), పసుమర్తి హరినాథ శాస్త్రి (మృదంగం), సబార్డినేట్ సుశీల, గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు వెంకటే శ్వర ఫణి కుమార్ సిబ్బంది, ఎం పి ఏ విద్యార్థినులు అభినందించారు.

సామ్‌సంగ్ నుంచి బెస్పోక్ ఏఐ జెట్ అల్ట్రా కార్డ్‌లెస్ స్టిక్ వాక్యూమ్ క్లీనర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వినియోగ దారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, ఈ నెలలో జరిగిన 'వెల్‌కమ్ టు బెస్పోక్ ఏఐ గ్లోబల్ ఈవెంట్'లో ఆవిష్కరించబడిన, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన కార్డ్‌లెస్ స్టిక్ వాక్యూమ్ క్లీనర్ ను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. మెరుగుపరచబడిన ఏఐ క్లీనింగ్ మోడ్ 2.0, అధునాతన హెపా వడపోత వ్యవస్థను కలిగి ఉన్న ఈ తాజా ఆవిష్కరణ, స్మార్ట్ హోమ్ క్లీనింగ్ ఉపకరణాలలో సామ్‌సంగ్ నాయకత్వంపై నిర్మించబడింది.

చుక్కా రామయ్య ఐఐటి గ్రాండ్ టెస్టులో త్రివేణి ప్రభజనం

విశాలాంధ్ర-గుడివాడ : 8న జరిగిన చుక్కా రామయ్య ఐఐటి గ్రాండ్ టెస్టులో త్రివేణి ఇంగ్లీషు మీడియం 6వ,7వ తరగతిలో ప్రభజనం సృష్టించినట్లు స్కూల్ డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్ తెలిపారు. బుధవారం స్థానిక జగన్నధపురంలోని త్రివేణి ఇంగ్లీషు మీడియం పాఠశాల ఐఐటి టెస్టులో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించే కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మక జరిగిన ఈ గ్రాండ్ టెస్టులో 6వ తరగతిలో ప్రథమ బహుమతి1ఒక్కరు. ద్వితీయ బహుతులు 5గురు, తృతీయ్యా బహుమతులు 4గురు, 7వ తరగతి చెందిన ప్రథమ 5గురు, ద్వితీయ బహుతులు 4గురు విద్యార్థులు సాధించి నట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులకు మంచి బహుమతులు ఇవ్వడం గర్వకారణమన్నారు. ఏ విభాగంలో పోటీలు జరిగిన మా పాఠశాల విద్యార్థులు సత్తాచటి ప్రథమ స్థానలో నిలవడం పాఠశాల ప్రతిభకు నిదర్శనమన్నారు. ఇంతటి విజయానికి కారణమైన విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బంది కృషిని అయన అభినందించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారపక్షోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో ఈనెల22వ తారీకు వరకు కొనసాగే7వ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాలను రెండవ రోజైన బుధవారం అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించారు. దీనిలో భాగంగానే కూచిపూడి సెక్టార్ పరిధిలోని పెదపూడి-3వఅంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ ఏఎస్ కళ్యాణి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్త సిహెచ్ నాగమణి, గర్భవతులు బాధితులు తల్లులు పాల్గొన్నారు. మొవ్వ సెక్టార్ పరిధిలోని మొవ్వ-5వ కేంద్రం (నరసన్నపాలెం) కేంద్రంలో సూపర్వైజర్ ఏనుగు పుణ్యవతి ఆధ్వర్యంలో కార్యకర్త ఎన్ నాగమల్లేశ్వరి గర్భవతులు బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. ఈ పక్షోత్సవ ప్రాము ఖ్యత వివరిస్తూ పిల్లలు, తల్లులతో ర్యాలీ నిర్వహించారు.

క్రీడాస్థలంను అధికారుల పరిశీలన

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగాణాన్ని అధికా రులు పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలో బాస్కెట్ బాల్ కోర్ట్ నిర్మాణానికి, మరుగుదొడ్లు ఏర్పాటుకు సంబందించిన స్థలాన్ని పరిశీలించారు.కృష్ణా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిణి ఝాన్సీ లక్ష్మి, శాప్ ఏ.ఇ ప్రశాంత్ పరిశీలనకు విచ్చేయగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి వి రవి బాబు, వ్యాయామ విద్యా సహాయకులు, ధనియాల నాగ రాజు, రిటైర్డ్ పి.డిలు టి యస్ ఆర్ కే ప్రసాద్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు. అలాగే ఉంగుటూరు మండలం ఆత్కూర్ జడ్ పి హై స్కూల్ ప్రాంగణం లో ఉన్న ఇండోర్ స్టేడియంను కూడా వీరు పరిశీలించారు.

తాళ్లూరి పెట్రోల్ బంక్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-నందిగామ: తాళ్లూరి పెట్రోల్ బంక్ వారిఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయంగా చెప్పుకోవచ్చు బుధవారం స్థానిక పాత బైపాస్ లో గల బుడగ జంగాల కాలనీలో 50 కుటుంబాలకు ఉచితంగా భోజనం పంపిణీ చేశారు అంతే కాకుండా సంఘ సేవా కార్యక్రమాల్లో ముందుం టున్న తాళ్లూరి పెట్రోల్ బంక్ యాజమాన్యం స్థానిక డివిజర్ హాస్పిటల్ లో 40 రోజులు పాటు అల్పాహార విందు అందించే క్రమంలో గత నెల ఐదో తేదీ నుండి నేటి వరకు 33 రోజులు అల్పాహారం రోగులకు అందిస్తున్నారు ప్రతిరోజు గుడ్డు, అరటిపండు, రాగి జావా 9 రకాల టిఫిన్లు 150 మందికి అందిస్తున్నట్లు పెట్రోల్ బంక్ అధి నేత తాళ్లూరి అరుణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రానున్న కాలంలో పేద ప్రజలకు మరింత సేవ చేయ దానికి ముందు వరుసలో ఉంటామని "ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న" అన్న మదర్ థెరిసా వాక్కులను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో తాము పాల్గొంటున్నామన్నారు. బంక్ మేనేజర్ వినయ్, సిబ్బంది రాణి, త్రివేణి, రాజు, మనోహర్, పవన్‌లు డైలీ పాల్గొంటున్నారు.

12న పాటలపోటీలు

విశాలాంధ్ర- మాచర్ల : చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 12న లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల పల్నాడు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సినీ పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ క్యాబినెట్ గెస్ట్ చుండూరు వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గెలుపొందిన విజేత లకు మొదటి బహుమతిగా రూ 5 వేలు నగదు, 2వ బహుమతిగా రూ. 4 వేలు నగదు, 3వ బహుమతిగా రూ. 3 వేలు నగదు, కన్సొలేషన్ బహుమతులు ఇరువు రికి రూ.1000ల చొప్పున అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన గాయకులకు ప్రోత్సాహక బహుమతి,రూ. 300లు నగదు అందజేస్తామన్నారు. స్థానిక మానుకొండ కళ్యాణ మండపం ఆవరణలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12న ఉదయం 10 గం టలకు జరిగే ఎంపిక కార్యక్రమం జరుగుతుందన్నారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు పాల్గొంటున్నట్లు తెలిపారు. వివరాలకు 9849065882కు సంప్రదించాలన్నారు.

బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లకు శిక్షణ

విశాలాంధ్ర-మంగళగిరి : స్థానిక అంజుమన్-ఈ-హిమాయతుల్ ఇస్లాం-ఈద్గా కమ్యూనిటీ హాల్లో బుధవారం 87-మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గపు బూత్ స్థాయి అధికా రులు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్య క్రమం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గపు ఓటర్ల నమోదు అధికారిణి ఏ.లక్ష్మీకుమారి మాట్లాడుతూ బీఎల్ఓలకు, సూపర్ వైజర్లకు తగిన సూచనలు సలహాలను తెలియజేశారు. బీఎల్ఓలకు, సూపర్ వైజర్లకు వచ్చిన సందేహాలను నివృతి చేశారు. కార్యక్రమంలో తాడేపల్లి తహశీల్దార్ శివరామయ్య, దుగ్గిరాల తహశీల్దార్ సునీత, మంగళ గిరి- తాడేపల్లి అదనపు కమిషనర్ కె.శకుంతల, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని అందరూ బూత్ స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై శ్రద్ధ పెట్టాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారంపై శ్రద్ధ తీసుకో వాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ సిహెచ్. ఆదిలక్ష్మి సూచించారు. పోషణా పక్వాడా కార్యక్రమంలో భాగ ంగా చల్లపల్లి మోడల్ అంగన్వాడీ కేంద్రం, లక్ష్మీ పురం సచివాలయం-3 పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో జరిగిన కార్యక్ర మాల్లో ఆదిలక్ష్మి పాల్గొ న్నారు. ఈనెల 8వ తేదీన ప్రారం భించిన పోషణా పక్వాడా కార్యక్రమాలు 22వ తేదీ వరకు మండలంలోని 59 అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించను న్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, మహిళా పోలీ సులు ఎస్.నాగలక్ష్మి, దుర్గాభవానీ, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్కె. ముంతాజ్, సుజాత, లీలావతి, సహాయకులు, గర్భిణీలు పాల్గొన్నారు.

వైసీపీ నేతలు అభినందనలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం వైసీపీ అధ్యక్షులుగా తిరిగి నియమితులైన రాజులపాటి రాఘవరావు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శిగా నియమితులైన కాజ గ్రామ ఉపసర్పంచ్ మందా శ్రీనివాస రెడ్డిలను ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అనిల్ కుమార్ బుధవారం సత్కరించారు. కాజ గ్రామంలో జరిగిన ఈ అభినందన సభలో ఎంపీపీ కొండేటి ఇందిర చందు దంపతులు, మర్రివాడ కాజిరెడ్డి, మర్రివాడబాబిరెడ్డి, తాతారాంబాబు, ఎంపీ టీసీలు ఆంజనేయులు (వేమల వాడ), పేకేటి వెంకట లక్ష్మి(కాజ-1), సర్పంచ్‌తాత స్వప్న (పద్దరాయుడు తోట), తదితరులు అధిక సంఖ్యలో హాజరైనారు.

మళ్ళీ సాయి శ్రీనాయీ బ్రహ్మణ సంక్షేమసేవా సంఘం డివిజన్ అధ్యక్షుడిగా దేవరపల్లి కోటి

విశాలాంధ్ర- గుడివాడ : బీసీల ఐక్యతకు, బలోపేతానికి కృషి చేసిన దేవర పల్లి కోటికి మళ్ళీ గుడివాడ డివిజన్ శ్రీసాయి నాయీ బ్రహ్మణ సంక్షేమసేవా సంఘం అధ్యక్షు డిగా ఏకగ్రీవంగా ఎనుకోవడం అభినందనీయమని మాజీ అధ్యక్షుడు వికృతి పోతురాజు అన్నారు. బుధవారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని శ్రీదేవరకొండ నాగన్న సత్రంలో గుడివాడ డివిజన్‌స్థాయి సాయి నాయీ బ్రహ్మణ సేవ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కు న్నారు. మణేశ్వరావు, క్యారదర్శులుగా సుబ్రహ్మణ్యం, రఘువయ్య, సత్య నారా యణ, తదితరులు ఎన్నికైయ్యారు. ఎన్నికైన నూతన కమిటిని పులువురు పూలమాలతో సత్కరించారు.

అమ్రిత సాయిలో జాతీయ స్థాయి టెక్నో సైబర్‌ఫెస్ట్

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల సమీపం లోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి లో టెక్నో-సైబర్ ఫెస్ట్ అసిస్ట్ అహ్వాన్ నిర్వహించామని సెక్రెటరీ & కర స్పాండెంట్ శ్రీ కె. రామమోహనరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు వారిలోని విజ్ఞానానికి సృజనాత్మకత ను జోడించి నూతన ఆవిష్కరణ లను రూపొందించ వచ్చునని తెలిపారు.ఈ విధంగా వారు దేశ సాంకేతిక అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిం చాలని కోరారు. ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. సైబర్ క్యాంప్, ట్రెజర్ హంట్, కోడింగ్ కంటెస్ట్, ఐడియా ఫోర్జ్, పోస్టర్ ప్రెజెంటేషన్స్ వంటి వివిధ సాంకేతిక అంశాల పై పోటీలు నిర్వహించామని తెలియ చేసారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శశిధర్ మాట్లాడుతూ స్టూడెంట్ యాక్టి విటీ క్లబ్స్ ద్వారా కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఈ టెక్నో సైబర్ ఫెస్ట్ ను నిర్వహి స్తున్నారని, మంచి ఇంజనీర్‌గా రూపుదిద్దుకోవాలంటే విద్యార్థు లకు క్రమశిక్షణతో పాటు, స్వయం నియంత్రణ, నూతన సాంకేతిక అంశాల పై పట్టు ఉండాలని తెలియచేసారు. దేశాభివృద్ధిలో ఇంజనీర్ పాత్ర చాలా కీలకమని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఈ పోటీ లలో సైబర్ క్యాంపు విభాగంలో అమ్రిత సాయి సిఐసి విద్యార్థులు చరణ్ ప్రకాష్ & టీం సిస్టం హ్యాకింగ్‌లో మొదటి స్థానాన్ని, ఈసీఈ విద్యార్థులు సిహెచ్ బాలాజీ & టీం మొబైల్ హ్యాకింగ్‌లో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కోడింగ్ కంటెస్ట్ లో మొదటి స్థానాన్ని మిక్ కళాశాల ఐటి బ్రాంచ్ విద్యార్థులు కె పాల్ జొనాథన్, కె ధను వెంకటేష్, ఎస్.కె ఇషాక్, రెండవ స్థానాన్ని అమ్రిత సాయి కళాశాల సి ఎస్ డి విద్యార్థులు బి జీవన్ కుమార్, బి తులసి రామ్ కైవసం చేసుకున్నారు. ఐడియా ఫోర్జ్ విభాగం లో అమ్రిత సాయి సి ఎస్ డి విద్యార్థులు ఎన్ నరేంద్ర, కె గోపాల కృష్ణ మొదటి స్థానాన్ని, మహా రాష్ట్ర పూణేకు చెందిన సిమ్బయోసిస్ ఇనిస్టూట్ విద్యార్థులు ధీమన్, జైన్,శర్మ, వైభర్ రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ట్రెజర్ హంట్ విభాగంలో అమ్రిత సాయి మొదటి సంవత్సరం విద్యార్థులు ఎస్.కె ఆషిక్ పాషా (ట్రిబుల్ ఈ), ఎస్ త్రినాధ్ (ఈసీఈ) మొదటి స్థానాన్ని, అమ్రిత సాయి రెండవ సంవత్సరం ఈసీఈ విద్యార్థులు ఎం వెంకటేశ్వరరావు, ఎస్ ప్రవీణ్ కుమార్ రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు: మాగు లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషకలతో కూడిన ఆహారం పంపిణీ మండల కేంద్రమైన పెద్దకూరపాడు 75 తాళ్లూరు ప్రాథమిక సామాజిక ఆరో గ్య కేంద్రాల్లో బుధవారం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగింది. 100 మందికి పోషకులతో కూడిన అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్ర మంలో డాక్టర్ వెలుగొండరెడ్డి, డాక్టర్ చైతన్య పాల్గొని మాట్లా డుతూ మాగు లూరి ఫౌండేషన్ సేవలు మరుగు లేమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు మొగులూరు కృష్ణారావు, కొండవీటి ప్రసాదు, కుంచనపల్లి కిరణ్ కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో బుధ వారం జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారులు వివిధ హోటల్స్‌లో తనిఖీలు నిర్వహిం చారు. కమిషనర్ ఆఫ్ ఫుడ్‌సేఫ్టీ, జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు నరస రావుపేట పట్టణంలో వివిధ హోటల్స్‌లో తనిఖీలు చేయడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీనారాయణ మాట్లా డుతూ హోటల్స్‌లో ఫుడ్‌కలర్, టెస్టింగ్ సాల్ట్ నిషేధమని తెలిపారు. వివిధ హోటల్స్‌లో శాంపిల్స్‌ను తీసుకొని హైదరాబాద్ లేబర్ కి పంపిస్తామని తెలిపారు. ల్యాబ్ లో రిజల్ట్ ప్రకారం ఎవరైతే టెస్టింగ్ సాల్ట్ కలర్స్ వాడు తున్నారో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర- రొంపిచర్ల: మండలంలోని మాచవరం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటో తరగతి చదువుచూ అనారోగ్య ంతో బాధ పడుతున్న విద్యార్థికి బుధవారం ఆర్థిక సహాయం పంపిణీ కార్య క్రమం జరిగింది. ఆ పాఠశాలలో ఒకటో తరగతి చదువుచున్న పేద విద్యార్థి గర్నెపూడి ప్రేమకుమార్ లివర్, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతు న్నారు. విషయం తెలుసుకున్న నాజ్ ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషన్, గుంటూరు వారి తరపున బి.లాల్ అహమ్మద్ రూ.5వేలు, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు వి.నాగరాజు రూ.వెయ్యి, మదన్ మోహన్ రూ.వెయ్యి, అందజేశారు. గ్రామ పెద్దలు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి.అబ్రహం, ఉపాధ్యాయులు ఎం.వి. నాగయ్య, రామాంజనేయులు, శారదా తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార పక్షోత్సవాలు



విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల పరిధిలోని నాగులపాడు, రాయపాడు గ్రామాలలో అంగన్‌వాడి కేంద్రాలలో పోషకాహార పక్షోత్సవాల కార్యక్రమాన్ని సూపర్‌వైజర్లు వై.రాజ్యలక్ష్మి, వి.అరుణలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భస్థ శిశువు నుంచి రెండు సంవత్సరాలు నిండే వరకు(1000 రోజుల సంరక్షణ) బిడ్డ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి గర్భిణీ స్త్రీలకు వివరించారు. ఈ కాలంలో తీసుకోవాల్సిన ఆహారము, టీకాలు గురించి అవగాహన కల్పించారు. ప్రతి నెల పిల్లల బరువులు, ఎత్తులు తీయించుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఎం.రమాదేవి, శివపార్వతి, అంగన్‌వాడీ వర్కర్ ప్రమీల, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షల కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలోని నల్లగార్లపాడు, మాచవరం గ్రామాలలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు బుధవారం పరీక్షల కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. గుంటూరు నాజ్ ఫౌండేషన్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మదన్ మోహన్ సహకారంతో నల్లగార్లపాడు గ్రామంలో గల ఆర్ సియం ప్రైమరీ స్కూల్, అంబేద్కర్ నగర్ లో గల ఎంపిపి స్కూల్, మాచవరం గ్రామంలో గల ఎంపిపి(ఎస్.టి) స్కూల్‌లో 5వ తరగతి పూర్తి చేసుకుని 6వ తరగతిలో చేరబోతూ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు పరీక్షల కిట్స్ పంపిణీ చేశారు. మండలంలో మాచవరం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికో న్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మారుతున్న సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలను 6వ నుండి 9వ తరగతి వరకు చదువుకునేందుకు తమ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు నాగరాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి.అబ్రహం కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అసిస్ట్ సంస్థ సేవలు విలువైనవి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: అసిస్ట్ స్వచ్ఛంధ సంస్థ సేవలు విలువైనవని మున్సిపల్ చైర్మన్ షేక్‌రఫాని చెప్పారు. అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు రూ. లక్ష విలు వైన నిత్యావసర నరుకులు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ రఫాని మాట్లాడుతూ నిత్యం పారిశుధ్యం కోసం పాటు పడే కార్మికుల సంక్షేమానికి అసిస్ట్ సంస్థ తన వంతు సహాయం ఎప్పుడూ అందజేస్తున్నదని కొనియాడారు. మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు, అసిస్ట్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ జాస్తి రంగారావు, విష్ణుప్రియ పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తపై వైసిపి నాయకుడు దాడి

విశాలాంధ్ర-విజయపురిసౌత్: మాచర్ల మండలం విజయ పురిసౌత్‌లో టీడీపీ కార్యకర్తపై వైసీపీ గ్రామ అధ్యక్షుడు దాడి చేసి తీవ్రంగా గాయపరచిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే విజయపురిసౌత్‌గ్రామ వైసిపి అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి,టీడీపీ కార్యకర్త బట్ల కుంట ప్రసన్నలు పక్క పక్కనే నివాసం ఉంటున్నారు. ప్రసన్న గేదెలు పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ప్రసన్న ఇంటి ఆరు బయట శుభ్రం చేసుకుంటున్న క్రమంలో రామిరెడ్డికి,ప్రసన్నకు వివాదం జరిగింది.దీనితో రామిరెడ్డి ప్రసన్నపై దాడి చేశాడు. ప్రసన్న తలకు తీవ్ర గాయం కావడంతో విజయ పురిసౌత్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రసన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రామిరెడ్డిని అరెస్ట్ చేసినట్లు విజయపురిసౌత్ ఎస్ఐ షేక్ మహమ్మద్ షఫీ తెలిపారు.

సత్తెమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో సామినేని

విశాలాంధ్ర నందిగామ : మండల పరిధిలోని అంబారుపేట లో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ తల్లి అమ్మవారి తిరునాళ్ల మహో త్సవంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయ భాను బుధ వారం పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిం చారు. ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అంద జేశారు. అమ్మవారి తీర్థప్రసాదాలు ఉదయభాను స్వీకరించారు. సామినేని ఉదయభాను మాట్లాడుతూ పశ్చిమ కృష్ణలో అత్యంత మహిమ కలిగిన అమ్మవారిగా పేరుందిన శ్రీ సత్యమ్మ అమ్మవారి తిరునాళ్లు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి అన్నారు.